జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 66 | హైదరాబాద్, డిసెంబరు 27 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## భారతీయ సంస్కృతిపై పెరుగుతున్న ఆసక్తి: మోదీ



న్యూఢిల్లీ : భారత దేశ సంస్కృతి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి విదేశీయుల్లో పెరుగుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆదివారం మాట్లాడుతూ, మన సంస్కృతిని ప్రోత్సహించడానికి, అందరికీ తెలియజేయడానికి కూడా వారు సహాయపడుతున్నారన్నారు. పుస్తక పఠనం పట్ల ప్రజలు ఆసక్తి పెంచుకోవాలన్నారు. "ఈ ఏడాది మీరు చదివిన పుస్తకాల గురించి నాకు చెప్పండి. 2022లో ఏయే పుస్తకాలు చదవాలో ఓ జాబితాను తయారు చేసుకోవడానికి ఇతరులకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది" అని చెప్పారు. ఇటీవల తమిళనాడులో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అమరులైన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్, గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్‌లకు మోదీ గౌరవ వందనం చేశారు. వరుణ్ సింగ్ అనేక రోజులపాటు మృత్యువుతో సాహసోపేతంగా పోరాడారని, చివరికి దురదృష్ట వశాత్తూ అమరుడయ్యారని చెప్పారు. 2021 ఆగస్టులో ఆయనను శౌర్య చక్రతో సత్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన తాను చదివిన పాఠశాల ప్రిన్సిపాల్‌కు రాసిన లేఖలో సామాన్యంగా ఉండటం గురించి గొప్పగా చెప్పారన్నారు. 'మన్ కీ బాత్' లక్ష్యాన్ని వివరిస్తూ, ఇది ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడం కోసం కాదన్నారు. క్షేత్ర స్థాయిలో మార్పు కోసం పని చేసేవారి సమష్టి కృషిని వివరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. కరోనా వైరస్ రూపాంతరం ఒమైక్రాన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

## ఢిల్లీలో నైట్ కర్ఫ్యూ...



న్యూఢిల్లీ: దేశ రాజధానిలో ఒమైక్రాన్ కేసులు అంతకంతకూ పెరుగుతుండటంతో ఢిల్లీ ప్రభుత్వం ఆదివారం సాయంత్రం కీలక నిర్ణయం తీసుకుంది. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకూ నైట్ కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 27వ తేదీ సోమవారం నుంచి ఇది అమల్లోకి రానుంది. ఢిల్లీలో ఆదివారం ఒక్కరోజే 290 కోవిడ్ కేసులు నమోదు కావడం, ఒకరు మృతి చెందడం పరిస్థితి తీవ్రతకు అద్దంపట్టింది. శనివారం సైతం 249 కొత్త కేసులు నమోదైనట్టు ఢిల్లీ ఆరోగ్య శాఖ లెక్కలు చెబుతున్నాయి. కొత్త సంవత్సరం వేడుకలకు సంబంధించి జిల్లా మేజిస్ట్రేట్లను ఢిల్లీ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ ఇప్పటికే అప్రమత్తం చేసింది. క్రిస్మస్, న్యూ ఇయర్ నేపథ్యంలో కోవిడ్ అత్యంత వేగంగా విస్తరించే అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించాలని అదేశించింది.

## నేను చెప్పాను, మోదీ చేశారు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: కొవిడ్-19 వేరియంట్లను తట్టుకుని ఆరోగ్యంగా ఉండేందుకు దేశ ప్రజలకు బూస్టర్ డోస్ ఇవ్వాలని తాను చేసిన సూచనని మోదీ ప్రభుత్వం అంగీకరించిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. మోదీ ప్రభుత్వం వేసిన ఒక మంచి అడుగు ఇదేనని, దీంతో దేశ ప్రజలందరికీ వ్యాక్సీన్ అందనుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశంలో జనవరి 3 నుంచి టీకా కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తున్నామని, ఈసారి బూస్టర్ డోస్‌ను కూడా అందించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం ప్రకటించారు. దీనిపై రాహుల్ గాంధీ తన అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా స్పందించారు. దేశంలో ఎక్కువ మంది ప్రజలకు టీకా అందలేదని, టీకా కార్యక్రమం ఇంకా ప్రాథమిక స్థాయిలోనే ఉందని పేర్కొన్న రాహుల్ గాంధీ.. ఇక బూస్టర్ డోస్ ఎప్పుడు వేస్తారంటూ మోదీ ప్రభుత్వాన్ని ఏద్దేవా చేశారు. డిసెంబర్ 22న రాహుల్ ఈ ట్వీట్ చేశారు. కాగా, తాజాగా బూస్టర్ డోస్ అందించనున్నట్లు కేంద్రం ప్రకటించడంపై రాహుల్ తన ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ "కేంద్ర ప్రభుత్వం నా సలహాను అంగీకరించింది. ఇదొక మంచి ముందడుగు. దేశంలోని ప్రతి ఒక్కరికి వ్యాక్సీన్/బూస్టర్ రక్షణ అందుతుంది" అని ట్వీట్ చేశారు.



## ఎన్ని కోట్ల కొలువులిచ్చారో లెక్క చెప్పండి..

**బండి సంజయ్‌కు మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ..**

హైదరాబాద్: బండి సంజయ్‌కు తెలంగాణ మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. బీజేపీది నిరుద్యోగ దీక్ష కాదు..సిగ్గులేని దీక్ష అంటూ ఫైరయ్యారు. తెలంగాణ యువతకు ఉద్యోగాల కల్పనపై టీఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు. మరి దేశంలో నిరుద్యోగ యువతకు కేంద్రం ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటిదాకా ఎన్ని కోట్ల కొలువులిచ్చారో లెక్క చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని.. కేంద్రం వల్ల తెలంగాణకు దక్కిన జాబ్‌లెన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐటీ జాబ్స్‌కు గండికొట్టి యువత నోట్లో మట్టికొట్టారు.. మళ్లీ సిగ్గులేకుండా నిరుద్యోగ దీక్షలకు దిగుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీమానిటైజేషన్, జీఎస్టీ నిర్ణయాలతో కొత్త వచ్చిన ఉద్యోగాలు ఎన్ని, ఊడిన ఉద్యోగాలు ఎన్నో (మిగతా 2లో..)

## 'నిరుద్యోగ దీక్ష' చేపడితే.. అభ్యంతరం ఏంటి: బండి సంజయ్



హైదరాబాద్: ఉద్యోగాల భర్తీ కోసం బీజేపీ చేపట్టిన 'నిరుద్యోగ దీక్ష'కు తరలివస్తున్న విద్యార్థి, నిరుద్యోగ సంఘాల నాయకులను, పార్టీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. కోవిడ్ నిబంధనలకు లోబడి తమ పార్టీ కార్యాయలంలో 'నిరుద్యోగ దీక్ష' చేపడుతుంటే ప్రభుత్వానికున్న అభ్యంతరం ఏంటని ఆయన ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 'నిరుద్యోగ దీక్ష'తో పీఠం కదిలిపోతుందనే భయంతోనే ఈ దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా చేపడుతున్న దీక్షకు రాకుండా అడ్డుకోవడం కేసీఆర్ నియంత, అహంకార పాలనకు నిదర్శనమని బండి సంజయ్ విమర్శించారు. "ఏళ్ల తరబడి ఉద్యోగాలు రాక దాదాపు 600 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నా. కేసీఆర్ కళ్లకు కన్పడటం లేదా?. ఉద్యోగ, ఉపాధి కరువై లక్షలాది మంది నిరుద్యోగ యువతీ, యువకులు అల్లాడుతున్నా కళ్లుండి చూడలేని కబోధిలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మేధావులు, విద్యావేత్తలు, ప్రజాస్వామిక వాదులంతా ఈ చర్యను ముక్త కంఠంతో ఖండించాలి. నిరుద్యోగ యువతీ, యువకుల పక్షాన బీజేపీ చేపడుతున్న 'నిరుద్యోగ దీక్ష'కు రాజకీయాలకు అతీతంగా మద్దతివ్వాలని ప్రజాస్వామిక వాదులను కోరుతున్నా." అని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## శక్తివంతమైన బ్రహ్మోస్ చూస్తే శత్రు దేశాలు వణికిపోవాలి: రక్షణ మంత్రి రాజ్‌నాథ్




ఢిల్లీ: ప్రపంచంలో ఏ దేశమూ భారత్ వైపు కన్నెత్తి చూసేందుకు సాహసించకుండా బ్రహ్మోస్‌ను తయారు చేయాలని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. లక్నోలో బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. డిఫెన్స్ టెక్నాలజీ అండ్ టెస్టింగ్ సెంటర్, బ్రహ్మోస్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి సింగ్ మాట్లాడుతూ.. 'మేం బ్రహ్మోస్ క్షిపణిని తయారు చేస్తున్నామని, ఇతర రక్షణ పరికరాలు, ఆయుధాలను తయారు చేస్తున్నామని, అప్పుడు ఏ దేశంపైనా దాడి చేసే అవకాశం లేదని అన్నారు."భారత దేశంపై కన్నెత్తి చూసే సాహసం చేయడానికి ఇతర దేశాలకు అవకాశం లేకుండా అత్యంత సమర్థవంతమైన బ్రహ్మోస్ క్షిపణులను భారత్ తయారు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. అణ్వాయుధాలను తిప్పికొట్టగలిగే సామర్థ్యం మనకు అవసరమని చెప్పారు. బ్రహ్మోస్ క్షిపణులు, తదితర ఆయుధాలను భారత దేశం తయారు చేస్తోందని, అయితే ఇతర దేశాలపై దాడి చేయాలనే ఉద్దేశంతో వీటిని తయారు చేయడం లేదని తెలిపారు. శత్రుత్వ భావంతో ఏ దేశమైనా మనపై దాడి చేస్తే, దేశ ప్రజలను కాపాడుకోవడం కోసం వీటిని తయారు చేస్తున్నామని చెప్పారు. ఇతర దేశాలకు చెందిన భూమిని కనీసం ఒక అంగుళం మేరకైనా కబ్జా చేసే నైజం భారత్‌కు లేదని స్పష్టం చేశారు. బ్రహ్మోస్‌ను భారత దేశ గడ్డపై తయారు చేయాలనుకుంటున్నది ఇతర దేశాల శత్రుత్వ దృష్టి మన దేశంపై పడకుండా చేయడానికేనని తెలిపారు. పాకిస్థాన్‌ను ప్రస్తావిస్తూ, కొంత కాలం క్రితం భారత దేశం నుంచి వేరుపడిన పొరుగు దేశం ఉద్దేశాలు ఎల్లప్పుడూ భారత దేశానికి వ్యతిరేకంగా ఎందుకు ఉంటాయో తనకు అర్థం కావడం లేదన్నారు. పొరుగు దేశం మన దేశంలోని ఉరి, పుల్వామాలలో ఉగ్రవాద చర్యలకు పాల్పడిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఉగ్రవాద దాడుల అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఓ నిర్ణయం తీసుకున్నారని, వెంటనే ఆ దేశంలోకి వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని చెప్పారు. (మిగతా 2లో..)



www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

**స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్**

మిత్రులారా !
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

**స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్**

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# ప్రజాపాలన కథనానికి స్పందన

## స్పందించిన మైనింగ్ అధికారులు

## ఇసుక అక్రమార్కుల పై కొరడ

## నాలుగు ట్రాక్టర్లు సీజ్


గురువారం 23, డిసెంబరు 2021 ప్రజాపాలన
పాన్కల్ వాగులో ఇసుక తోడేస్తున్నారు..



జన్నారం రూరల్ డిసెంబర్ 26 ప్రజపాలన:మండలంలోని పలు జలాషయాల నుండి గత కొంత కాలంగా అక్రమంగా ఇసుక తరలించడాన్ని బట్టబయలు చేస్తూ ఈ నెల 23న " పోన్కల్ వాగులో ఇసుక తోడెస్తున్నారు'' అని ప్రజాపాలన దినపత్రికలో కథనం వెలుబడింది.. ఈ వార్తా పై స్పందించిన జిల్లా ఉన్నతా దికారులు ఆదివారం అకస్మిక తనికీలు నిర్వహించి నాలుగు ట్రాక్టర్ లను పట్టుకున్నారు. అదేవిధంగా మండలం పై రెండు రోజులు గా నిఘా పెట్టిన మైనింగ్ అధికారులు విశ్వాస నీయంగా అందిన సమాచారం తో ఆదివారం అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నాలుగు ట్రాక్టర్ లను పట్టుకుని సీజ్ చేసినట్టు మైనింగ్ అధికారులు తెలిపారు.

**అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట పరంగా చర్యలు**

మండలంలోని వివిధ గ్రామాల వాగు వాగుల నుండి,అదేవిధంగా గోదావరి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్ లను ఆదివారం పట్టుకుని కేసులు నమోదు చేసి నట్లు మంచిర్యాల గనులు, భూగర్భ శాఖ జిల్లా అధికారి బాలు తెలుపారు. పట్టుకున్న ట్రాక్టర్ లను స్థానిక పోలిస్ స్టేషనలో అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హేచ్చారించారు.

## ఘనంగా చిగురుపాటి కుమారస్వామి జన్మదినోత్సవ వేడుకలు

గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్26:ఆదివారం భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ చిగురుపాటి కుమారస్వామి గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బి కే ఆర్ వృద్ధాశ్రమం



– వెల్దిపాడు మరియు అమ్మ చిల్డ్రన్ హొమ్– గన్నవరం లలో గల అనాథ బాలలకు, వృద్ధులకు వస్త్రదానం, అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ చైర్మన్ శ్రీమతి కానూరి శేష మాధవి మాట్లాడుతూ నీతి నిజాయితీ లతో ప్రజాసేవకు అంకితమై, నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు చిరునామాగా నిలవడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో ఆయన ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలిచారని, ఆశ్రమ కార్యక్రమాల నిర్వహణలో ఎనలేని సహకారాన్ని అందించిన శ్రీ చిగురుపాటి కుమారస్వామి గారి జన్మదినోత్సవం ఆశ్రమంలో జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని, ఆయన పుట్టినరోజు సందర్భంగా అనాథ బాలలకు, వృద్ధులకు ఉచితంగా బట్టలు, భోజనం అందించడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వి వినయ్ కుమార్, కె. శ్రీనివాసరావు, గుర్రం దుర్గాప్రసాద్, బొకినాల అశోక్ మరియు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రాధా వర్ధంతి వేడుకలు



గన్నవరం ప్రజా పాలన ప్రతినిధి డిసెంబర్ 26:బాపులపాడు మండలం కోడూరుపాడు దివంగత వంగవీటి మోహన రంగా వర్ధంతి రంగా అభిమానులు. ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ఉన్న రంగా విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. రిక్షా కార్మికుల , దళితులు హక్కుల కోసం పోరాటం చేస్తున్న వ్యక్తి రాజకీయ సంఘ విద్రోహ శక్తులు అయన పై దాడి చేసి అన్యాయం ప్రాణాలు తీశారన్నారు. రంగా అశయాలు, పోరాట పటిమ నేటి తరాని అదర్శణీయమన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గరికపాటి పుల్లయ్య గ్రామ వైకాపా అధ్యక్షుడు చందుశివ , ఆళ్ల భాను , గరికపాటి శంకర్ , ఇరుదల సుధాకర్, కానుమోలు పూర్ణచంద్రరావు , అంబటి రాజా , సిహెచ్ రాజా , నరసయ్య ,శ్రీరామపురం వెంకటేశ్వరరావు, కొండపల్లి వెంకన్నా,కళ్లే వెంకటేశ్వరరావు రంగా అభిమానులు ,రంగా – రాధ మిత్రమండలి యువసేనతో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాస్కులు ధరించండి ఓమిక్రేన్ తరిమికొట్టండి: కారంపూడి ఎస్ ఐ వి బాలకృష్ణ

కారంపూడి... డిసెంబర్26..ప్రజాపాలన ప్రతినిధి :స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బాలకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ ఓమిక్రేన్ వేరియంట్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కొన్ని కేసులు వచ్చాయి మండలాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరు మాస్కు ధరించాలి అని భౌతిక



దూరం పాటించాలని ప్రతి ఒక్కరూ మీ చేతులు శుభ్రంగా కడుక్కొని ఎప్పటికప్పుడు శానిటేషన్ చేసుకోవాలని ఎస్సై సూచించారు డిసెంబర్ 31 అర్ధరాత్రి బహిరంగ ప్రదేశాల్లో కేకులు వేయడం పార్టీలు చేసుకోవడం నిషేధం ప్రజలు ఎవరు ఇళ్లల్లో వాళ్లే వేడుకలు చేసుకోవాలని మరియు ఫ్లెక్సీలు ఎవరి స్థలంలో వాళ్లే కట్టుకోవాలని పబ్లిక్ స్థలంలో కట్టుకునే వాళ్ళు పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని న్యూ ఇయర్ వేడుకల్లో బహిరంగ ప్రదేశాల్లో కేకులు వేయడం గొడవలు చేయటం ప్రజలకు ఇబ్బంది కలిగినట్ల చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కారంపూడి ఎస్ ఐ వి బాలకృష్ణ తెలియజేశారు.

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవాలి



పాలేరు డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి : నేలకొండపల్లి: పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రాజీనామా చేసి గెలవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల అధ్యక్షులు బొడ్డు బొందయ్య డిమాండ్ చేశారు. హస్తం గుర్తు చూసే ప్రజలు ఆయనకు ఓట్లేశారని, వ్యక్తిగతంగా ఆయన గెలిశారనే తెరాస నాయకుల ప్రచారాన్ని ఆయన కొట్టి పడేశారు. మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్కను వ్యక్తిగతంగా విమర్శిస్తే ఊరుకోబోమని, గ్రామాల్లో కందాళను తిరగవివ్వమని మండల కాంగ్రెస్ నాయకులు స్పష్టం. చేశారు. భట్టి కుటుంబసభ్యులు వివిధ కారణాలతో మరణిస్తే దాన్ని రాజకీయాలకు ఆపాదించడం సరికాదని ఆయన అన్నారు. పాలేరు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని, ఇక్కడ మళ్లీ ఎన్నికలు వచ్చినా భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని బొందయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పార్టీ మారినా కార్యకర్తలు, నాయకులెవరూ ఆయనతో పాటు పార్టీ మారలేదనే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టిలో ఉంచుకోవాలని నాయకులు అన్నారు. అభివృద్ధి చేయకుండానే మధిరలో ఎమ్మెల్యేగా భట్టి మూడు సార్లు గెలిచారా అని తెరాస నాయకులను ప్రశ్నించారు. ఒక్కసారి పాలేరులో కందాళ రాజీనామా చేసి గెలవాలని ఎతెరాస నాయకులకు సవాలు విసిరారు. తుమ్మలను ఓడించేందుకు పనిచేసిన తెరాస నాయకులే ప్రస్తుతం కందాళ వెంట ఉన్నారని కాంగ్రెస్ నాయకులు అధికారి కూడా వరుసగా రెండేళ్లు నేలకొండపల్లి మండలంలో పనిచేయని దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. కూసుమంచి తెరాస అధ్యక్షుడిగా ఉన్న దళితున్ని ఎందుకు మార్చారో అందరికీ తెలుసన్నారు. దళితుల పట్ల పక్షపాతం వహిస్తున్న ఈ ఎమ్మెల్యేకు పాలేరు ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. పాలేరు నియోజకవర్గ సేవా దళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు జెర్రిపోతుల అంజని,బోయిన వేణు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజామియా, నాయకులు రేగూరి హనుమంతరావు, సత్యనారాయణ, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, రాచకోండ అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కారల్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభోత్సవం

మేడిపల్లి, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 11లో కారల్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ,స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మరియు కార్పొరేటర్ సుభాష్ నాయక్, టీఆర్ఎస్ నాయకులు బైటెంటి ఈశ్వర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, బండారి రవీందర్ లు పాల్గొని



బ్యాడ్మింటన్ అకాడమీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.విద్యార్థులు, యువకులు చదువుతోపాటు క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమములో డివిజన్ అధ్యక్షులు బొటుమంచి సునిల్ ,ప్రధాన కార్యదర్శి జెట్ట చంద్రశేఖర్ మరియు అకాడమీ యాజమాన్యం మధు,అవినాష్ రెడ్డి,నవీన్,రాకేష్,కోచ్ సురేష్ (నేషనల్ ప్లేయర్%ఒ%స్టేట్ ఛాంపియన్),దీప్తి శాలిని(ఇంటర్నేషనల్ ప్లేయర్%ఒ%నేషనల్ ఛాంపియన్), డివిజన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అటో కార్మికులను అన్ని విధాలుగా అదుకుంటాం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి : కరొన నెపత్యము లొ అటొ కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారు అయినవి..సమాజము లొని రవాణ రంగములో అటొ కార్మికుల సంబంధం విడదీయరాని బంధం.. అపదలొ ఉన్న అనెక మంది జీవితాలు కాపాడిన అటొ కార్మికులు ఇప్పుడు తమ జీవితాలె అపద పడిపొయినయి అని అటొమెన్స్ వెల్ఫర్ అసోషియేషన్ నియొజకవర్గ గౌరవ అధ్యక్షలు మడుపు వెణుగొపాల్ రావు అన్నరు..లక్షలాది మంది కి బతుకు తెరువు చుపుతున్న అటొ రంగాన్ని కాపాడుకొవల్సిన బాధ్యత సమాజము పైన ఉన్నదని అయన అన్నరు..అందుకని ప్రతి ఒక్కరూ అందుకు కృషి చెయ్యలని కొరారు..నియొజకవర్గం లొని తమ యునియన్ కు సంబందించిన కుటుంబంలో ని చదువు కొనె విద్యార్థిని విద్యార్థుల బాధ్యత ను నెటి నుండి తాము చెప్పట్టుతామని ప్రకటించారు.. పేదరికం కారణంగా ఎ ఒక్క విద్యర్తిని విద్యార్థులు చదువు కు దూరము కాకుడదు అనెదె మా లక్ష్యం అని అందుకె ఈ నిర్ణయం తిసుకొన్నమని తెల్పరు..అవసరం ఉన్న ప్రతి అటొ కార్మికులు అదర్ కార్డు, విద్యార్థుల పొటొ లు బొనఫైడ్ సర్టిఫికేట్ తొ మంచాల్ రొడ్ లొని నవ్యపౌండెషన్ కార్యాలయ లొ కాని ఎంబిఆర్ నగర్ లొ ని %ఎ–హీూ=%లొ కాని సంప్రదించి విద్యార్థులకు కావల్సిన వస్తువులు పొందవచ్చని లెద 9949340206 కు పొన్ చెసి సహాయము పొందవచ్చుఅని తెల్పరు.. ఈ కార్యక్రమం లొ యునియన్ అధ్యక్షలు బాస్కర్,శ్రీకాంత్ రెడ్డి,జహంగీర్, షబ్బిర్ కంబాలపల్లి చింటూ తదితరులు గౌరవ అధ్యక్షలు మడుపు వెణుగొపాల్ రావు ను ఘనంగా సన్మానించారు.

## వెంకటరామయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..

తల్లాడ, డిసెంబర్ 26 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని బాలపేట గ్రామానికి చెందిన రైతు పులి వెంకటరామయ్య ఇటీవల అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరిది పేద కుటుంబం కావడంతో బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు హైదరాబాద్ కు చెందిన వివేకానందా భారతి ఆశ్రమ ఆధ్యాత్మిక సేవా సంస్థ అధ్యక్షులు శుభ్రతో చైతన్య స్వామి (రాజేష్)కి పరిస్థితిని వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించి వారు



ఆర్థిక సహాయం అందించడానికి ముందుకొచ్చారు. శుభ్రతో చైతన్య స్వామీజీ, అతిథి ఈశ్వర్, ఆనంద యోగి, సాయి గణేష్, బాలంపేట వచ్చి రైతు కుటుంబ సభ్యులను పరామర్శించి 25 వేలను అందించారు. అంతేకాకుండా పిల్లల చదువులకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట బిజెపి మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, గాదె కృష్ణారావు, చిట్టెం నరసింహారావు, వాడవల్లి నాగేశ్వరరావు, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

## ఎన్ని కోట్ల కొలువులిచ్చారో లెక్క చెప్పండి..

(మొదటి పేజీ తరువాయి)

చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. ప్రపంచమంతా కరోనా సంక్షోభ సమయంలో 20లక్షల కోట్ల ప్యాకేజీ అంటూ ఒక్క రూపాయి సాయం చేయని భారతీయ జుమ్లా పార్టీ మీది కాదా.. ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకోలేక సిగ్గులేని రాజకీయాలు చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం కానీ మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మీరు కల్పించిన ఉద్యోగాలు, నోటిఫికేషన్లు, ఖాళీలపైన ఒక శ్వేపపత్రం విడుదల చేసే దమ్ముందా అంటూ మండి పడ్డారు. బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా తెలంగాణ కంటే ఎక్కువ ఉద్యోగాలిచ్చారా..? బూటకపు దీక్షకు పూనుకున్న మీరు రాష్ట్ర యువతను రెచ్చగొట్టి, వారిని చదువు నుంచి, ఉద్యోగ ప్రయత్నాల నుంచి దృష్టిని పక్కదారి పట్టించే కుట్రనే ఈ దొంగ దీక్ష అంటూ విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే దీక్ష చేయాల్సింది ఇక్కడ కాదు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అంటూ ఫైర్ అయ్యారు. హామీ ఇచ్చిన దాని కన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన మా ప్రభుత్వాన్ని కాదు, లక్షలాది ఉద్యోగాలను పెండింగ్ లో పెట్టిన మీ కేంద్ర ప్రభుత్వాన్ని గల్లా పట్టుకుని నిలదీయాలి.. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 15లక్షల ఖాళీలను ఎందుకు ఇంకా భర్తీ చేయలేదో ప్రధానిని ప్రశ్నించాలి.

## శక్తివంతమైన బ్రహ్మోస్ చూస్తే శత్రు దేశాలు వణికిపోవాలి: రక్షణ మంత్రి రాజ్‌నాథ్

(మొదటి పేజీ తరువాయి)

వైమానిక దాడిలో కూడా విజయం సాధించామని రాజ్‌నాథ్ చెప్పారు. ఎవరైనా మనవైపు దుష్ట దృష్టితో చూస్తే, సరిహద్దు దాటి చర్యలు తీసుకోవచ్చు, ఇది భారతదేశ బలం అని మేము ఈ సందేశం ఇచ్చాము. రక్షణ మంత్రి, రక్షణ ప్రాజెక్టులను హైలైట్ చేస్తూ, "ఈ రోజు ఇక్కడ రెండు యూనిట్లకు శంకుస్థాపన చేస్తున్నామని, మన దేశ భద్రత దృష్ట్యా ఇది ముఖ్యమైనది, అలాగే రక్షణ ఉత్పత్తి యూనిట్ ప్రాంతంలో ఉత్తరప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం కల్పించడంలో ఇది విజయవంతమవుతుంది. ఎంతోమందికి ఇక్కడ ఉపాధి లభిస్తుందని, ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు కొత్త అధ్యాయమని ఆయన అన్నారు. రక్షణ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను అభినందించిన రాజ్‌నాథ్‌సింగ్, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ, "ఆరు, ఎనిమిది, పది నెలల్లో భూసేకరణ సాధ్యమవుతుందని ఊహించలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టుకు రెండు నిధులు ఇచ్చారు. ఒకటిన్నర నెలలు." 100 ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చిందన్నారు.

## బత్తుల చంద్రంకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలి

హైదరాబాద్:ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా బత్తుల చంద్రం గారిని నియమించాలని తెలంగాణ దళిత సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండ ఆశన్న ప్రభుత్వాన్ని కోరారు ...ఈయన గతంలో 2001 సం,,లో తెలంగాణ రాష్ట్ర సమితి (టి.అర్.ఎస్) పార్టీ స్థాపించిన తర్వాత కూడా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారూ....అప్పుడు ఆయనకు వచ్చిన బస్సు గుర్తుని మీరు అడిగారని అప్పటి ప్రొఫెసర్ ఇన్నయ్య గారు మరియు ముషణం స్వామి చరణ్ గౌడ్ గార్లు వచ్చి తెలుపగానే అప్పుడు ఆయనకు వచ్చిన బస్సు గుర్తును ఆయన విత్ డ్రా చేసుకుని మీ గెలుపుకి ఆయన వంతు కృషి చేశారూ.... ఆయనకు ఇన్ని రోజులు దళిత బహుజనుల సమస్యలపై కొట్లాడిన అనుభవం ఉంది అలాగే బడుగు బలహీన వర్గాలకు సేవ చేయాలనే ఆయన తపనకు మీరా పదవి ఇస్తే దళిత బహుజనులకు ఇంకా ధైర్యంగా ఉంటుంది ఆయనకు మారుమూల ప్రాంతాలలో పేద ప్రజలకు అన్యాయం జరిగింది అని తెలియగానే తక్షణమే ఆయన ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు న్యాయం చేసేందుకు పరితపించిన నాయకుడు ఆయన అందుకనే ఆయనకు ఈ పదవిని ఇవ్వాలని కోరుతున్నాను....

## జాన్ పోలిత్ గోల్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

వైరా, డిసెంబర్ 26 (ప్రజాపాలన న్యూస్): వైరా మండలంలోని కొండకొడిమ గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జాన్ పోలిట్ గోల్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు, కళా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నిరు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ రూబెన్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు శాంతికి మార్గమని అన్నారు. గోల్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు, నిరుపేదలకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గమును అనుసరించి పేదలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నిర్వాహకులు ప్రసాద్, డిప్యూటీ ఎమ్మార్వో కష్టాలవెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దొంతబోయిన శ్రీను, మాజీ సర్పంచ్ దాసరి దానియేలు, దరా వెంకట్, యూత్ నిర్వాహకులు మాచర్ల రమేష్, చల్లా జోజి, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, నాగేశ్వరరావు, ఆంటోని శ్రీను, సూతకాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రూ 14 లక్షలతో కమ్యూనిటీ హాల్ పైఅంతస్తుకు పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ 24వ డివిజన్లోని ఈస్ట్ జ్యోతి నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ పైఅంతస్తుకు రూ14 లక్షలతో పనులకు స్థానిక కార్పొరేటర్ గుర్రాల రమ వెంకటేష్ యాదవ్ తో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముద్దం రామచందర్, ఈస్ట్ జ్యోతి నగర్ కాలనీ వాసులు తోట నరసింహ, గుర్రాల భాస్కర్ , భాస్కర్ గౌడ్, నర్సింగ్ రావు, రవి, చేర్ల పరమేష్ ,సతీష్, గణేష్ నగర్ ప్రెసిడెంట్ తోట కృష్ణ , జ్యోతి నగర్ ప్రెసిడెంట్ భాస్కర్, కాలనీ మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



బెల్లంపల్లి: డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ రేణుకుంట్ల ప్రవీణ్, జ్యోతి లచే నిర్మించిన నూతన గృహప్రవేశానికి హాజరై ఆశీర్వదించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జయతార దంపతులు. ఆదివారం రేణికుంట్ల ప్రవీణ్, జ్యోతిలాచే నిర్మించిన నూతన గృహ ప్రవేశానికి హాజరైనారు. బెల్లంపల్లి పట్టణం లోని బూడిద గడ్డ బస్తీ ఏరియాలోని సొంత స్థలంలోనే ఇల్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, తెరాస నాయకులు భీమా గౌడ్, మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, స్థానిక కౌన్సిలర్లు బడికల కమల రమేష్, కెమ్మెట్టి సరిత, పోలు ఉమాదేవి, రాములు నాయక్, తెరాస నాయకులు ఇప్ప తిరుపతి, పరిశ రవీశ్వర్, తాటికొండ మురళి, బడి కల రమేష్. ఎస్ కే రాజ్ మహమ్మద్, తదితరులు హాజరైనారు.

## వంగవీటి మోహన రంగా కు ఘణంగా నివాళులు అర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు..



పాలేరు డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి :వంగవీటి మోహన రంగా కు ఘణంగా నివాళులు అర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలో గౌతమి స్కూల్ లో రెండు తెలుగు రాష్ట్రల మున్నూరు కాపు వంగవీటి మోహన రంగా 33 వ వర్ధంతి నేలకొండపల్లి టౌన్ అధ్యక్షుడు సాగి నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై వంగవీటి మోహన రంగా కు ఘణంగా నివాళులు అర్పించారు. మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా మన మధ్య లేకపోయినా రెండు తెలుగు రాష్ట్రల ప్రజల గుండేల్లో గూడు కట్టుకున్న మహా నాయకుడు అని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు నున్నా నరసింహారావు, మగ్రి శివా, చిట్టేంశెట్టి వెంకటేశ్వర్లు, కాశిని వెంకటేష్, కొవ్వూరి రేవంత్, కందికొండ శ్రీనువాసరావు, రామకృష్ణ, వాకా శ్రీనాథ్, చెన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. మారిశెట్టి వెంకటేశ్వరరావు నేలకొండపల్లి.

## ఎర్రుపాలెం సర్పంచ్ ని సన్మానించిన గ్రామస్తులు




ఎర్రుపాలెం డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలంలోని ఆదివారం రోజున గ్రామపంచాయతీ పరిధిలో గల రామచంద్రాపురం ఎస్సీ కాలనీ నందు ఎన్నో సంవత్సరాలుగా కంప చెట్లు ముళ్ళ పొదలతో నిండి ఉన్న క్రైస్తవుల స్మశాన వాటిక పూర్తిస్థాయిలో శుభ్రం చేసి చుట్టూ పెన్సింగ్ ప్రహరి ఆర్చి మరియు గది నిర్మాణం చేయడం జరిగినది. స్మశాన వాటిక నిర్మాణం చేసినందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ మొగిలి అప్పారావు ఘనంగా సన్మానించడం జరిగినది.

## కోవిడ్ ఆంక్షలను అతిక్రమిస్తే కఠిన చర్యలు



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్26, ప్రజాపాలన :కోవిడ్ ఆంక్షలను అతిక్రమిస్తే కఠిన చర్యల తీసుకోవడం జరుగుతుందని రామగుం డము పోలీస్ కమీషనర్ ఎస్ చంద్ర శేఖర్ రెడ్డి ఐపిఎస్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఒమిక్రాన్ వేరియంట్ దృష్ట్యా రాష్ట్రంలో వేరియంట్ ను నియంత్రించడంలో భాగంగా న్యూ ఇయర్ వేడుకలపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. విధించిన ఆంక్షలను అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకోనబడుతాయని అన్నారు. న్యూ ఇయర్ వేడుకలపై వ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం నుండి జనవరి 2 వరకు అమలులో ఉంటాయని , ర్యాలీలు, బహిరంగ సభలపై నిషేదించబడటంతో పాటు, అధికారిక కార్యక్రమాల్లో హజరయ్యేవారు తప్పని సరిగా మాస్కును ధరించి, భౌతిక దూరాన్ని పాటించాల్సి వుంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించేవారిని గుర్తించేందుకుగాను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రధాన రోడ్డు మార్గాలు , ఇతర రోడ్డు మార్గాలపై పోలీస్ బృందాలచే ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడు తాయని తెలిపారు.

## యేసు క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు.....



ఎర్రుపాలెం డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు ఆర్సీఎం చర్చి లో శనివారం అర్ధరాత్రి పూజలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ తలపనేని అంతోని కేక్ కట్ చేసి ప్రార్థనలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధించిన సందేశాన్ని అందరూ పాటించాలని.. ప్రతి మతం తోటి వారిని ప్రేమించాలని చెబుతోందన్నారు..ఈ సందర్భంగా ఆయన అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని క్రిస్మస్ పండుగను ఘనంగా ఘనంగా కొనియాడారు.

## కాంగ్రెస్ పార్టీ బూత్ ఎన్రోల్మెంట్ సైదు గంగాధర్ ఘన సన్మానం



కోరుట్ల,డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి నాయక్వములో కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోగన్ పల్లి గ్రామం నియోజక వర్గ స్థాయిలోని ముందుగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు చేయించడం లో కృషి చేసిన బూత్ ఎన్రోల్మెంట్ అధ్యక్షులు సైధు గంగాధర్ కు నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ మెంబర్ షిప్ ఎన్రోల్మెంట్ కో ఆర్డినేటర్ ముహమ్మద్ అవేజ్ ప్రత్యేక అధినందనలు తెలిపారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు బూత్ ఎన్రోల్మెంట్ అధ్యక్షులు సైదు గంగాధర్ నీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మత సామరస్యంతో కూడిన ప్రగతి మరియు మంచి సమ సమాజం కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలని ఈ సందర్భంగా కోరారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన, దేశాన్ని నిర్మించిన , తెలంగాణ తెచ్చిన,ఇచ్చిన గొప్ప పార్టీ కాంగ్రెస్ లో సభ్యత్వం తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జువ్వాడి కృష్ణారావు కోరడం జరిగింది.. కోరుట్ల నియోజకవర్గంతో పాటు నిజామాబాద్ పార్లమెంట్ అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు ఆమోదయోగ్యమైన రీతిలో ఆశించిన దాని కన్నా మంచి స్పందన వస్తుందని నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ మెంబర్ షిప్ ఎన్రోల్మెంట్ కో ఆర్డినేటర్ ముహమ్మద్ అవేజ్ తెలపడం జరిగింది. కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న వారికి 2 లక్షల రూపాయల భీమాను కల్పిస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోరుట్ల మండలం అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్య నారాయణ,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,దుర్గం శేఖర్,బెజ్జరపు శ్రీను, ఆఫీజ్ ,బూర్గుల శ్రీహరి, గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్,నక్క నర్సయ్య,గౌతం రెడ్డి,రమేష్,శేఖర్, లక్ష్మారెడ్డి,మోహన్ రెడ్డి,అశోక్, రాజ్ కుమార్, స్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుడగ జంగాల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మెన్ కప్పరి స్రవంతి చందు ను శాలువాతో సన్మానించారు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 26 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు ని మరియు మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య ని, కేంద్ర బేడ బుడగ జంగాల సమితి సభ్యులు, మరియు రాష్ట్ర బేడ బుడగ జంగాల సమితి సభ్యులు, కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు ని, స్వచ్ సర్వేక్షన్ అవార్డు వచ్చినందుకు అభినందించి సన్మానించడం జరిగింది. పాల్గొన్నవారు ఆల్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ యాదగిరి హక్కుల దండు రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి హనుమంతు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కోడి గంటి నరసింహ ఆలిండియా సెక్రటరీ కాంత్తినరసయ్య అధికార ప్రతినిధి గగన వెంకటస్వామి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గగనం వెంకటేశం రాష్ట్ర కోశాధికారి తూర్పాటి శ్రీనివాసులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తూర్పాటి కృష్ణ ఉప్పల్ అధ్యక్షులు శ్రిరాములు జంగం మెట్ అధ్యక్షులు గోవిందు యాదయ్యా కళాకారుడు శివ ప్రచార కమిటీ సత్యనారాయణ షాద్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి చిన్న కొటయ్య, రాష్ట్ర నాయకులు రామచందర్, గగనం తిరుపతి దుర్గాప్రసాద, వెంకటయ్య రాములు, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీగా దండం వెంకటస్వామి, నిజానికవి దశరథ్ ఫలక్నామా, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మేడిపల్లి, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 16వ డివిజన్ గణేష్ నగర్లో స్థానిక కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కమల హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ ఆశా అశోక్ వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,షుగర్,కంటి పరీక్షలు, ఈఎన్టీ పరీక్షలు,(గైనిక్) గర్భిణీ స్త్రిల జాగ్రత్తలు,జనరల్ ఫిజిషన్,అన్ని రోగాలకు ఉచిత పరీక్షలతో పాటు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేసిన కమల హాస్పిటల్స్ యాజమాన్యం డాక్టర్ ఆశా అశోక్ వారి బృందంతో పాటు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. పీర్జాది గూడ 16వ డివిజన్ గణేష్ నగర్ చుట్టుపక్కల ఉన్నటువంటి పలు కాలనీల ప్రజలను ఉద్దేశించి ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని, ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200మందికి పైగా వారికి సంబంధించిన వ్యాధులను చూపించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శంకర్ గౌడ్,ఉపాధ్యక్షుడు నర్సింహ రావు, గణేష్ నగర్ అధ్యక్షుడు రమేష గౌడ్,ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు సమ్మి రెడ్డి,వాజిద్ భాయ్,ఉపాధ్యక్షులు బీ కృష్ణవేణి,విష్ణుపురి కాలనీ అధ్యక్షుడు ఉమా మహేశ్వర్ రెడ్డి,ఆర్టీసీ కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్, కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, భాస్కర్,ఖాలీద్, శ్యామ్,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ ఖాజా,కిరణ్,డాక్టర్ శ్రావ్య సిస్టర్స్ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## మధిర నియోజకవర్గ ప్రజాప్రతినిధులు తాతమధుకి ఘన సన్మానం



మధిర డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో స్థానిక వర్తక సంగం ఆవరణలోఖమ్మం జిల్లా స్థానిక సంస్థల నుండి ఎమ్మెల్సీ గెలుపొంది తొలిసారిగా మధిరకు వచ్చిన తాతా మధుని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం సభాధ్యక్షులు లింగాల కమల్ రాజు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది అనంతరం ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీ మధుకి. ఘనంగా సన్మానించారు కెసిఆర్ఈ సంక్షేమ ఫలాలు పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నారు కోరారు కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మల్లాది వాసు బొమ్మెర రామ్మూర్తి నియోజక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రావు శ్రీను కనుమూరు వెంకటేశ్వరావు నరసింహమూర్తి శ్రీనివాస్ రంగా కోటేశ్వరరావు వేణు మొండితోక లత ఎంపీపీ లత జయకర్ భాస్కర్ రెడ్డి అన్ని మండలాల జెడ్పిటిసి ఎంపీపీ సర్పంచులు ప్రజా ప్రతినిధుల్ను పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం

**తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



వెల్గటూర్, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తనుగుల చంద్రకళ కు 10 వేల ఆర్థిక సహాయం పంపించారు. చంద్రకళ చిన్నతనంలోనే తండ్రి చనిపోయారు. ఇంద్ర కళ కు ఇటీవలే వివాహం నిశ్చయం కాగా ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వలన సోదరుడు తనుగుల శేఖర్ స్థానిక టి.ఆర్.ఎస్ నాయకులను కలిసి పరిస్థితి వివరించారు. వెంటనే స్పందించిన మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏలేటి కృష్ణారెడ్డి కొండపల్లి సహకార సంఘం అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, కోటిలింగాల దేవస్థానం చైర్మన్ పదిరె నారాయణరావు చొరవతో తన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ విషయం తెలపగానే తక్షణమే స్పందించిన మంత్రి ఆదివారం రోజున 10000 వేలు ఆర్థిక సహాయం పంపించారు. ఈ డబ్బులను స్థానిక నాయకులు తనుగుల శేఖర్ సోదరి తనుగుల చంద్రకళ కు అందించారు. సందర్భంగా తనువుల శేఖర్ సోదరి చంద్రకళ కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు మంత్రి ప్రత్యేక కృతజ్ఞత తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక టి.ఆర్.ఎస్ నాయకులు ఇప్పల లచ్చయ్య, గంగాధరిశేఖర్ ఎం.డి సలీం, కె. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా భవన నిర్మాణ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడండి

**అధికారులకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ నాయకులు**



బెల్లంపల్లి: డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మునిసిపల్ పరిధిలోని 30 వ వార్డు మహమ్మద్ ఖాసిం బస్తీలో గతంలోడ్వాక్రా భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని స్థానిక అధికార పార్టీ నాయకులు కబ్జా చేస్తున్నారని అట్టి స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు గెల్లి జయ రామ్ యాదవ్, మెరుగు రామకృష్ణ లు మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తూ 30వ వార్డులోని 170 పి పి లో దాదాపు 10 గుంటల స్థలాన్ని 2012 లో కబ్జా చేయాలనీ అధికార పార్టీ నాయకులు ప్రయత్నించగా సింగరేణి అధికారులు వచ్చి కబ్జా ను అడ్డుకోవడం జరిగిందని, ఈ స్థలం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను అనుకోని రోడ్డుకు ఉందని, దాదాపు గా 10 కోట్ల రూపాయలు విలువ చేసే ఈ స్థలాన్ని తెరాస అగ్రనాయకుల అండతో కొందరు తెరాస నాయకులు ఇప్పుడు మళ్ళీ అక్రమ నిర్మాణం చేస్తున్నారని, ఈ స్థలం 2006 లోనే స్థలంను అప్పటి రేవన్యు అధికారులు పరిశీలించి ప్రభుత్వపరంగా మునిసిపల్ పాలక వర్గం విజ్ఞప్తి మేరకు మునిసిపల్ డ్వాక్రా బజారు కాంప్లెక్స్ భవన నిర్మాణానికి కేటాయించారని అన్నారు. అట్టి స్థలాన్ని కబ్జా దారులు తప్పుడు పత్రాలు సృష్టి%శీ%చి ఆసిఫాబాద్ గౌరవ కోర్ట్ ను తప్పు దోవ పట్టించడం జరిగిందని, ఇది గమనించిన సింగరేణి యాజమాన్యం కోర్ట్ కు వాస్తవాలు తెలియపర్చ గా కోర్ట్ ఈస్థలానికి స్టేట స్కో ఆర్డర్ 2012 లోనే ఇవ్వడం జరిగిందని కోర్ట్ వివాదం లో వున్నా ఈ స్థలంలో అక్రమ నిర్మాణం ఎలా చేస్తారని వారన్నారు. వెంటనే ఈ అక్రమ నిర్మాణం ను కూల్చి వేసి డ్వాక్రా సంఘానికి కేటాయించిన స్థలం వారికే ఇవ్వాలనివారువారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోగెల్లిజయరాం,మెరగు రామకృష్ణ,ఎం, శ్రీను , వార్డ్ కాంగ్రెస్ కార్యకర్తలు రాజేందర్,రసురేష్, సురేష్,ప్రశాంత్,రవి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 27, డిసెంబరు 2021

# ప్రతిపక్ష ఐక్యతకు కాంగ్రెస్ గండం

దేశ ప్రధాని కావాలని అనుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ ఇప్పటికీ కొన్ని భ్రమల్లోనే ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల విజయాలను ఆసరాగా చేసుకోవాలని గద్దెనెక్కాలని ఆశిస్తున్న ఆయన ప్రతిపక్షాల ఐక్యత, నిస్పృహలను పూర్తిగా విస్మరిస్తున్నట్లు కనిపిస్తోంది. పంజాబ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికల తరువాత అంటే 2022 మార్చి తరువాత ఎంతో మెరుగవుతుందన్న అంచనాలో కాంగ్రెస్ ఉంది. కానీ కాంగ్రెస్, ప్రతిపక్షాల ఐక్యత అందని మానిపండులాగే మిగిలిపోయింది. అయితే 2018లో కాంగ్రెస్ పోరాట స్ఫూర్తి వారికి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో విజయాలను తెచ్చిపెట్టిన విషయాన్ని మరవకూడదు. లోక్‌సభ ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు పొందిన ప్పటికీ ఆ ఏడాది డిసెంబరులో రాహుల్‌గాంధీ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన తరువాత దేశంలోనే అతి పురాతనమైన పార్టీలో నాయకత్వ సమస్య సమసిపోయినట్లే అనిపించింది. అలాంటిదేమీ జరగలేదు సరికదా.. 75 ఏళ్ల సోనియాగాంధీ ఇప్పటికీ ఏఐసీసీ తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగుతూనే ఉన్నారు. ఇదే సమయంలో పార్టీలో అసంతృప్తి గళాలు పెరిగిపోయాయి. అసమ్మతి వర్గం జీ%--%23లో ఒకరైన గులాం నబీ ఆజాద్ ఈమధ్య బహిరంగంగానే విమర్శలు గుప్పించడం మొదలు పెట్టారు. జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్‌తో సమాంతరంగా రాజకీయ సమావేశాలూ నిర్వహిస్తున్నారు. ఆజాద్ 72 ఏళ్ల వయసులో విమర్శకుల నోళ్లు మూయించేందుకు ప్రయత్నిస్తున్నారా లేక శరద్ పవార్, మమతా బెనర్జీ, వై.ఎస్. జగన్ వంటి వారి మాదిరిగా కొత్త దారి వెతుక్కుంటున్నారా వేచి చూడాల్సిన అంశం. కేరళ, అసోంలలో ఎన్నికలు ముగిశాయి. వచ్చే ఏడాది మొదట్లో జరిగే పంజాబ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తే కాంగ్రెస్ మళ్లీ గాడిన పడుతుందని రాహుల్ గాంధీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నట్లు కనిపిస్తున్నా... అందులో వాస్తవం పిస రంతే. తృణమూల్ కాంగ్రెస్‌కు కాంగ్రెస్‌కు పడటం లేదు. తృణమూల్, ఆమ్ ఆద్మీ మధ్య సఖ్యత లేదు. రాష్ట్రీయ జనతాదళ్‌తోనూ కాంగ్రెస్ కయ్యాలకు దిగుతోంది. యూపీలో ప్రియాంక గాంధీ, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మధ్య కూడా ఉప్పూ నిప్పు మాదిరిగానే ఉంది. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనూ బీజేపీ, ఎన్డీయే లలో భాగం కాని పార్టీలు తమలాగే ఆలోచిస్తున్న ఇతర పార్టీలతో కలిసి ఒక్క సమావేశాన్ని కూడా నిర్వహించలేక పోయాయి. ఇదే జరిగి ఉంటే వ్యవసాయ చట్టాలపై కేంద్ర వైఖరిని అందరి దృష్టిలో పడేలా చేసే అవకాశం ఉండేది. లోక్‌సభ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. కాబట్టి ప్రతిపక్షాలు ఇప్పటి లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూండవచ్చు. ఇంకోలా ఆలోచిస్తే తమ ఆధిపత్యాన్ని నిరూ పించుకునే ప్రయత్నంగానూ చూడవచ్చు. ఇందుకు తాజా తార్కాణం 40 అసెంబ్లీ స్థానాలు మాత్రమే ఉన్న గోవా లాంటి చిన్ని రాష్ట్రంలోనూ తృణమూల్, ఆప్, కాంగ్రెస్ ఆధి పత్యం కోసం పోటీ పడుతూండటం. బెంగాల్ ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత మమతా బెనర్జీ దేశవ్యాప్తంగా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. త్రిపుర, గోవా, హరియాణాల్లో పార్టీని విస్తరిస్తున్నారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితికి కాంగ్రెస్ స్వీయ లోపాలు లేకపోలేదు. సీనియర్ నేత, వ్యూహకర్త అహ్మద్ పటేల్ మరణించి ఏడాది దాటుతోంది. అయిన్పటికీ ఆయన స్థానాన్ని భర్తీ చేసే నేతను గుర్తించలేకపోయారు. అహ్మద్ పటేల్ లాంటి నాయకులు ఉండి ఉంటే ప్రతిపక్షాలతో రహస్య చర్చలు జరిపేందుకు... ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఒక్కతాటిపై గట్టిగా నిలబడేందుకు దోహదం చేసేవారు. బెంగాల్ విజయంతో మమత అత్యాశతో వ్యవహరిస్తోందని కాంగ్రెస్ భావిస్తున్న పక్షంలో ఆ పార్టీ ఒక్కసారి వెనుతిరిగి చూసుకోవడం మేలు. 2015, 2020లలో ఢిల్లీలో రెండు సార్లు, 2019లో ఆంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. మమత బెనర్జీ కేంద్ర బిందువుగా యూపీఏ రూపుదిద్దుకునేందుకు సోనియా గాంధీ అంగీకరించి ఉంటే.. పార్లమెంటు వ్యవహా రాలు, పార్టీ పరమైన అంశాలను చక్కదిద్దుకునేందుకు రాహుల్‌గాంధీకి మంచి అవకాశం దక్కి ఉండేది. అలాగే సచిన్‌పైలట్, భూపేశ్‌భగేల్‌లతో కలిసి ప్రియాంక గాంధీ పార్టీ ప్రచారకర్తగా వ్యవహరించేవారు. ఎన్డీయేతర పార్టీలన్నింటినీ ఒక్క తాటికిందకు తెచ్చి యూపీఏకు కొత్త రూపునిచ్చేందుకు జరగుతున్న ప్రయత్నాలను కాంగ్రెస్ 2014 నుంచే విస్మరిస్తోంది. తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు, శివసేన, శరద్ పవార్ నేతృ త్వంలోని ఎన్సీపీ... ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు అవసరాన్ని పదే పదే ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ నాయకత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించింది. 2024లో దేశ అత్యున్నత పదవికి రాహుల్ పోటీపడటం లేదు. కానీ ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి ఎవరు నేతృత్వం వహించాలన్న విషయంలో తన మాట చెల్లుబాటు కావాలని గాంధీ కుటుంబం భావిస్తూండవచ్చు. 2004%--%2014 మధ్యకాలంలో అచ్చం సోనియాగాంధీ పోషించిన పాత్ర చందంగా అన్నమాట!

# సూరంటే కారుతున్న కన్నీళ్లు



మసులుతున్న ఏసర్లో పోసింది
....
ఆమె ఇష్టాలని ఇత్తడి బిందెలో
దాచి అటకెక్కిచింది..
ఆమె తెలివిని తగులేసి గుంజకి
కట్టేసింది...
ఆమె భవిషత్తును బూడిద చేసి
తట్టలో ఎత్తి
పెంట కుప్పలో పారేసింది....
ఆమె అడుగులు ఊడ్చిన ఆకిలి
వరకే...
ఆమె మాటలు ఇంటి పెంకులు
కిందే...
ఆమె మోస్తున్న బరువు
వీపునానుకున్న మొగురానికి ఎరుక..
ఆమె దుఃఖం ఎంతటిదో
ఉప్పునీళ్ళ బాయికి తెలుసు..
ఆమె గుండెనొప్పి ఎసొంటిదోకొప్పెర
కింద
మండుతున్న కొర్రాయినడుగు...
ఆమె కష్టాలుఆ ఇంటి సూరంటే
కారుతున్న కన్నీళ్లు...
ఆమె చిరునవ్వును గుమ్మిలో దాచిపెట్టి
గుమ్మంలో గంగిరెద్దులా నిలబెట్టి..
నోరున్న మూగదాన్ని సేసింర్రు
తెలివున్న ఎడ్డిదానిగా మార్చింర్రు....
అలిసిపోయి పాకురు పట్టిన ఆమె
పానానికి
అరుగుబండే ఆసరా...

# "రాజ్యాంగం " ఒక్కటే సరైన భావ వ్యక్తీకరణకు మార్గం

చీఫ్ జస్టిస్ రమణ గారు ప్రతీ సారీ ఆలోచింపజెసేటటువంటి వ్యాఖ్యలు , దేశానికి దిశానిర్దేశం చేసే మాటలు చెప్తారు అనేది మళ్ళీ ఒకసారి , వారి తెలుగు రాష్ట్రాల పర్యటనలో వెల్లడయ్యింది . సమాజం లో జరుగుతున్న చాలా సున్నితమైన అంశాలను వ్యక్త పరిచినప్పుడు, దిశానిర్దేశితమైన "రాజ్యాంగం " ఒక్కటే సరైన భావ వ్యక్తీకరణకు మార్గం . మన తెలుగు వాడు దేశ అత్యున్నత నాయస్థానానికి చీఫ్ అయ్యారు అనే ఒక సంతోషం ఉన్నా , ఒక వైవిధ్యమైన , సామాన్యుని ఆలోచనను , భావాలను వ్యక్తీకరించగలిగినప్పుడు , సంతోషం తో పాటు గర్వంగా అనిపిస్తుంది . అంతపెద్ద స్థాయిలో ఉన్న వ్యక్తి తెలంగాణాలో ఆంధ్రలోనో ఒక మండలం లో ఒక గ్రామంలో ఉన్న వ్యక్తి అనుభవించే మానసిక అలజడిని , ఆ వ్యక్తి వ్యక్తపరచలేని భావాలను , సమాజపు మూలలను , రాజ్యాంగ ప్రాధమిక హక్కులకు ,వివక్ష కు , రూల్ అఫ్ లా ను , విడమర్చి ఆ సామాన్యుడికి అర్థమయ్యేలా చెపుతూ , ఆ సామాన్యుడు సమాజంలో బతకాలంటే , సదువుకున్న మేధావి వర్గం , ప్రభుత్వాల్లో ఉన్న పార్టీలు తప్పుదోవ పట్టినప్పుడు , మౌనాన్ని వీడి బాధ్యతను బుజాలకేసుకోవాలి , ఎందుకంటే కొన్ని సమయాల్లో , ప్రభుత్వం అనే శక్తి కి అనుసంధానంగా పని చేసే లేక ఆశించే లేక అభిమానించే కుల , ప్రాంత , భాష , కుటుంబ , వ్యాపార , రాజకీయ అనుభందం , బంధుత్వం ఉన్న వారు , వుండిన వారు , ఉండబోయే వారు అంతా ఏకమయ్యి , కళ్ళు , చెవులు మూసుకొని తప్పించుకు తిరుగుతారు , .... .. . ఆలాంటి ,సమయాల్లో , యిలాంటి మేధావి వర్గం పైనే ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకుంటారు , అప్పుడు సమాజాన్ని , ఆ పరిస్థితినుంచి కాపాడ గలిగే వారు ఈ మేధావి వర్గం వారే అని చాలా చక్కగా చెప్పారు . రాజకీయ వర్గాలు మాట్లాడితే , రాజకీయం అని కొట్టేసే పరిస్థితి , కానీ రాజాకీయం లో లేని వారు అప్పుడు ఆ సున్నితమైన సమయం లో మౌన వీడి , నిజాన్ని ఖరాఖండి గా మాట్లాడినప్పుడు , అరవలేని బలహీన గొంతులు అన్నీ ఏకమయ్యి , కలసి పోరాడే దిశ కనపడుతుంది , ఆ పోరాటం , మళ్ళీ రాజ్యాంగ పరిరక్షణ అనేదాన్ని నెలకొల్పుతుంది అని .

What is Article 19 of the Indian Constitution?

The heart of the Article 19 says%: »»%Everyone has the right to freedom of opinion and expression, this right includes freedom to hold opinions without interference and to seek, receive and impart information and ideas through any media and regardless of frontiers%.μμ

What is Article 21 of the Constitution of India?

Article 21 of Constitution of India: Protection of Life and Personal Liberty. Article 21 states that% No person shall be deprived of his life or personal liberty except according to a procedure established by law%.μμ %Thus, article 21 secures two rights: Right to life, and. 2) Right to personal liberty.

ఈ రెండు అధికారణాల మహత్తు వివరించడం కొన్నిసమయాల్లో ఎంతో లోతుగా ఉంటుంది , అలాగే కొన్ని సందర్భాలలో దాని పరిమితులను తెలియ జేస్తుంది , అయితే లోతులను , పరిమితులను సరిగ్గా అర్థం చేసుకోలేక వ్యక్తిగత జీవితాల దగ్గర నుండి సమాజ శ్రేయస్సు కోరి చేసే చట్టాల వరకు , వివిధ రకాలైన అభ్యంతరాలు , ఒడిదుడుకులను వ్యక్తులు , వ్యవస్థలు ఎదుర్కొంటుంటాయి . అటువంటి వాటిని సంకుచితం అంటే తగ్గించి , అవసరమున్నచోట తగ్గించినప్పుడు వాటిని విడమర్చి పరిధులను చెప్పాల్సిన బాధ్యత , సంస్కరణ వాదులు గా ,సమాజ శ్రేయస్సు కోరుకునే మేధావి వర్గం వారిపైన లెజిస్లేచర్ మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నప్పుడు , మౌనం వహించినప్పుడు , మాట్లాడినా వినాల్సిన వాళ్ళు విననప్పుడు ,మీడియా / జర్నలిజం , తమ రాతలతో అటు జ్యూడిషరీ ని మేల్కొల్పాల్సి వస్తుంది . ఒక్కో సారి మంచి తీర్పులు వచ్చినా అమలుకు నోచుకోని పరిస్థితి కూడా ఉంటుంది , అలాంటప్పుడు మళ్ళీ ఇదే ప్రక్రియ మొదలవుతుంది . అయితే చట్టాల పైన అవగాహన లేక , వాటిపై విరివిగా చర్చ జరగక వాటి లోతులను ప్రతీ గ్రామంలో ఉన్న వ్యక్తికీ తెలియక పోవడం , వెనుకబాటు తనానికి దారి తీస్తుంది అనేది నా అభిప్రాయం . ఎక్కడో , ఎదో ఈ విధానాన్ని బలంగా ఆపుతుంది



. అందరు చట్టాలను తెలుసుకుంటే , అవగాహన పెరుగుతే , ప్రశ్నలు పెరుగుతాయని , ప్రశ్నలు పెరిగినప్పుడు వాటి సమాధానాల కోసం , న్యాయం కోసం కోర్టుల మెట్టు ఎక్కుతారని , అప్పుడు కోర్టుల మెట్లెక్కే కేసులను తట్టుకునే మౌలిక సదుపాయాలు లేకపోవడం , ఉన్నా , వాదీ , ప్రతీ వాదీ మధ్య జరిగే సంభాషణలు దానికి సంబందించిన , దాన్ని ప్రభావితం చేసే వాడికి అది ఒక బ్రహ్మ పదార్థం లాగా ఉంటున్న సందర్భాలు , అక్కడి మౌలిక పరిసర ప్రాంతాలు , విధానాలు పద్ధతులు , తీర్పు వెలువడే వరకు జరిగే జాప్యం , ఈ మధ్యలో జరిగే మానసిక సంఘర్షణ , తట్టుకోలేని ఇంకా ఎన్నో ఇబ్బందులు , మారుతున్న న్యాయ సూత్రాలను వద్దులే అనుకుంటూ , సాంప్రదాయ , సామాజిక న్యాయ సూత్రాలకు లొంగి , లోబడి, హక్కుల ను తలరాత ఇంతే లే అనుకుంటూ పోతున్న వారి సంఖ్యే సమాజం లో ఎక్కువగా ఉంది . అందుకే భారతీకరణ కావాలి అన్నారేమో అనిపించింది . చట్టాలు కొంతమందికే చుట్టాలు అనే భావన పోవాలి , రాజ్యాంగం పిల్లల పుస్తకాల అట్టాలు , కవర్ పేజీ లు కావాలని కోరుకుంటూ ,మత గ్రంధాలకు , రాజ్యాంగానికి మధ్య తేడాను వివరించే దిశ అడుగులు వెయ్యాలని కోరుకుంటూ ..

# అంబేద్కర్ గారు మహిళలను ఉద్దేశించి..



బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారు శూద్ర అతిశూద్ర మహిళలను ఉద్దేశించి 1927 డిసెంబరు 27న మహడ్ సత్యాగ్రహంలో చేసిన ప్రసంగం మీరందరూ ఈ సభకు విచ్చేయడం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తుంది. కుటుంబంలో స్త్రీలు, పురుషులు ఏ విధంగా కలిసి సమస్యలను పరిష్కరించుకుంటారో అదేవిధంగా సమాజమనే కుటుంబంలో వచ్చే సమస్యలను స్త్రీలు, పురుషులు కలిసి సంఘటితంగా పరిష్కరించుకోవాలి. కేవలం పురుషులు మాత్రమే ఈ బాధ్యతను తమ భుజాలపై వేసుకున్నట్లైతే, నిస్సందేహంగా చాలా ఎక్కువ సమయం పడుతుంది . మహిళలు ఈ విషయంలో పాలుపంచుకుంటే త్వరితగతిన విజయం లభిస్తుంది. పూర్తిగా ఈ కర్తవ్యాన్ని మహిళలు చేపట్టలేకపోయినప్పటికీ , పురుషులకు సహకరించాలి. కాబట్టి ఇటువంటి సభలకు మీరు ఖచ్చితంగా హాజరు కావాలనే విషయాన్ని గుర్తుంచుకోండి. అంటరానితనం రూపుమాపడం అనే అంశం వాస్తవానికి మగవారికి సంబంధించినది కాదు. మీ మహిళలది. మగవారికి జన్మనిచ్చారు. మీకు తెలుసు ఇతరులు మనపట్ల ఎలా వ్యవహరిస్తారో , కొన్ని సమయాలలో పశువులకన్నా హీనంగా, మన నీడను కూడా భరించ లేరు మరికొన్ని సమయాలలో. ఇతరులు కచేరీలలో, న్యాయస్థానాలలో గౌరవ ప్రదమైన చోటు దక్కించుకుంటారు. మాకు మీ గర్భాన జన్మించినందుకు కనీసం సామాన్య రక్షక భటుడి ఉద్యోగం కూడా దొరకడం లేదు. మాకు జన్మనెందుకు ఇచ్చారు అని అడిగితే మీరు ఏం సమాధానం చెప్పగలరు? ఇక్కడ కూర్చున్న క్షత్రియ, ఇతర అగ్ర వర్ణాల జాతి స్త్రీలకు జన్మించిన పిల్లలకు మీకు జన్మించిన మాకు మధ్యగల బేధం ఏమిటి? అది మీరు తప్పనిసరిగా గ్రహించాలి. బ్రాహ్మణ స్రీలు ఎంత పవిత్రులో మీరు అంతే పవిత్రులు. వారికి ఎంత సచ్చీలత ఉన్నదో మీకు అంతే సచ్చీలత ఉన్నది. నిజానికి మీలో ఉన్న ధైర్య సాహసాలు వారిలో లేవు. మీ పిల్లలు ఎందుకు మానవహక్కులు కోల్పోవాలి? బ్రాహ్మణ స్రీలకు పుట్టిన పిల్లలు అంతటా ఆదరణ ఎందుకు పొందుతారు? మీకు జన్మించిన పిల్లలు అంతటా అవమానాలను ఎందుకు పొందాలి? మీరెప్పుడైనా ఈ విషయాన్ని ఆలోచించారా? మీరెప్పుడూ ఆలోచించి ఉండరని నేను అనుకుంటున్నాను. మీరు నిజంగా ఆలోచించి ఉన్నట్లైతే పురుషుకంటే ముందే మీరు సత్యాగ్రహం చేసి ఉండేవారు. మేము అంటరానివారుగా శిక్షించబడడానికి మేము చేసిన ఒకే ఒక్క పాపం మీ గర్భాన జన్మించడం? మీ గర్భాన జన్మించడం ఎందుకు పాపమవుతుంది? ఇతరుల గర్భాన జన్మించడం ఎందుకు పుణ్యమవుతుంది అనే విషయాలను మీరు విధిగా ఆలోచించాలి. మీరు గనుక ఈ విషయాన్ని ఆలోచిస్తే , పిల్లలకు జన్మినివ్వడం ఆపేయాలి. లేదా మీ పిల్లలపై పడిన ఈ కళంకాన్ని తొలగించాలి. ఈ రెండింటిలో ఏదో ఒకటి విధిగా చేయాలి. ఇకముందు కళంకితులుగా జీవించమని ప్రమాణం చేయండి. పురుషులు ఏ విధంగా విముక్తులవుటకు నిశ్చయులై ఉన్నారో మీరుకూడా అలాగే ఉండండి. నేను మీకు చెప్పే మరో విషయం ఏంటంటే మీరందరూ కూడా కాలం చెల్లిన హీనమైన ఆచార వ్యవహారాలు వదిలేయండి. నిజానికి సూద్రులు అతి శూద్రులు నుదుటిపై వారు శూద్రులు అతి శూద్రులు అనే ముద్ర ఏమీలేదు. మీరు పాటించే ఆచార వ్యవహారాలు మిమ్మల్ని శూద్రులు అతి శూద్రులుగా ఇతరులు గుర్తించేటట్లు చేస్తున్నాయి

ఈ ఆచారాలు, సాంప్రదాయాలు చాలాకాలం క్రితమే బలవంతంగా మనపై రుద్దబడినాయి. అయినప్పటికీ, ఈ ఆంగ్లేయుల పాలనలో వీటికి మనం ఆచరించాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. కాబట్టి మనలను అంటరానివారుగా గుర్తించేటందుకు సహకరించే ఆచారాలను, కట్టు బాట్లను వదిలివేయండి. మీరు చీరలు ధరించే తీరు మీ అంటరానితనానికి ఒక బలమైన చిహ్నంగా ఉంది. మీరు రూపాయి ఖర్చు కాకుండా మీరు చీర ధరించే తీరు విషయంలో ఉన్నత కులాల వారిని అనుకరించండి. అదేవిధంగా మీరు మెడచుట్టూ, చేతులకు ధరించే ఆభరణాలు కూడా మిమ్మల్ని అంటరానివారిగా గుర్తించే అవకాశాన్ని ఇస్తున్నాయి. ఒక హారంకన్నా ఎక్కువ దరించాల్సిన అవసరం లేదు. అవి మీకు మరింత అందాన్ని ఇవ్వవు. మీ భర్తలకు మరింత ఎక్కువ ఆయుష్షును ఇవ్వవు. ఆభరణాలకన్నా వస్త్రాలే ఎక్కువ శోభనిస్తాయి. కాబట్టి, వెండి ఇత్తడి ఆభరణాలపై మీ ధనాన్ని ఎక్కువ దుర్వినియోగం చేయకుండా శ్రేష్ఠమైన వస్త్రాలు కొనుక్కొండి. ఆభరణం తప్పనిసరి అనుకుంటే బంగారు అభరణాలు ఎంచుకోండి. అలాగే పరిశుభ్రతకు ప్రధాన్యత ఇవ్వండి. మీరు గ్రుహదేవత అనే విషయం మరువకండి. మనవాళ్ళు చనిపోయిన పశువుల మాంసం తినడం గత మార్చినెలనుంచి ఆపివేశారని తెలిసినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇంకా ఎవరైనా అలా చేయనట్లైతే మీరు వారికి చెప్పి మాన్పించండి. చనిపోయున పశువుల మాంసం తెస్తే సహించేది లేదని మీ భర్తలను హెచ్చరించండి. నాకు తెలుసు మీరు ఈ విషయం పట్ల తీవ్రంగా స్పందించినట్లైతే, ఈ చెడు అలవాటును పూర్తిగా నిర్మూలించవచ్చు. విద్యా, జ్ఞానం కేవలం పురుషులకే కాదు మహిళలకు కూడా అవసరం. కాబట్టి మీరు మీ కుతుళ్ళను చదివించండి. మీరు మీ తరువాత తరాన్ని సంస్కరించాలని కోరుకున్నట్లైతే బాలికలకు కూడా విద్య అందించాలి. నా సలహాను శ్రద్ధతో గ్రహిస్తారని ఆశిస్తున్నాను. అలాగే ఎంతమాత్రం అశ్రద్ధ కనబరచకుండా ఆచరించాలి. రేపు ఉదయం మీరు మీ ఇంటికి బయలుదేరే ముందుగా మీ చీరకట్టులో మార్పును చూపండి. అలా చేసిన పక్షంలోనే మీరు నా సలహా , సుచనలను గ్రహించారని నాకు విశ్వాసం కలుగుతుంది అనిత ప్రసంగం ద్వారా మనుధర్మ శాస్త్ర విషపు భావజాలా సమాజంలో అనగారి పోతున్న స్త్రీ సమాజ విముక్తి కోసం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ గారు ఈనాడు ప్రతి కులము లోనూ ప్రతి మతంలోనూ స్త్రీలు స్వేచ్ఛగా విద్యను అభ్యసిస్తున్నారు అంటే అది అంబేద్కర్ గారి ఒక పుణ్యమే. సముద్రగర్భం నుండి అంతరిక్షం వరకు పురుషునితో సమానంగా తమ ఉనికిని తమ మేధస్సుని స్త్రీలు ఈ ప్రపంచానికి చాటుతున్నారు అంటే అది అంబేద్కర్ గారు ఇచ్చిన ధైర్యమే, స్త్రీ స్వేచ్ఛ కోసం స్త్రీ స్వేచ్ఛ సమానత్వం కోసం పరితపించిన అంబేద్కర్ గారి పేరును ఈనాడు మహిళా సంఘాలు కనీసం కలుసుకోవడం అనేవి చాలా బాధాకర విషయం, ఈనాడు స్త్రీలపై అనేకమైన అకృత్యాలు జరుగుతున్నాయి అంటే స్త్రీలు అంబేద్కర్ గారిని ఆయన ఇచ్చిన మహిళ రాజ్యాంగ హక్కులను సరిగా అవగాహన చేసుకోవటమే ఒక కారణంగా చెప్పవచ్చు ఇకనైనా స్త్రీలు మేలుకొని అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగ హక్కులను కాపాడుకుంటూ తమపై జరిగే దాడులు అక్రమాలు అన్యాయాలను ప్రశ్నించి వాటికి అడ్డుకట్ట వేసి అంబేద్కర్ గారి ఆశయల భావ సంకల్పంతో సమసమాజం కోసం మహిళా స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడుతానని ఆశిద్దాం

**రవివర్మ పాలడుగు**
**వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు**
**మొబైల్ :9704722470**



## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్26 ( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వర్ష కొండ గ్రామంలో పురాతన పెద్దమ్మ తల్లి భక్తి శ్రద్ధలతో పిల్లాపాపలతో చల్లగా ఉండాలని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో సల్వాల శ్రీనివాస్ పెద్దలు దశరథం గణేష్ మరియు గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బూత్ ఎన్రోల్మెంట్ సైదు గంగాధర్ ఘన సన్మానం



కోరుట్ల, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి నాయకత్వములో కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోగన్ పల్లి గ్రామం నియోజక వర్గ స్థాయిలోని ముందుగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు చేయించడం లో కృషి చేసిన బూత్ ఎన్రోల్మెంట్ అధ్యక్షులు సైధు గంగాధర్ కు నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ మెంబర్ షిప్ ఎన్రోల్మెంట్ కో ఆర్డినేటర్ ముహమ్మద్ అవేజ్ ప్రత్యేక అధినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు బూత్ ఎన్రోల్మెంట్ అధ్యక్షులు సైదు గంగాధర్ నీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మత సామరస్యంతో కూడిన ప్రగతి మరియు మంచి సమ సమాజం కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలని ఈ సందర్భంగా కోరారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన, దేశాన్ని నిర్మించిన , తెలంగాణ తెచ్చిన,ఇచ్చిన గొప్ప పార్టీ కాంగ్రెస్ లో సభ్యత్వం తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జువ్వాడి కృష్ణారావు కోరడం జరిగింది. కోరుట్ల నియోజకవర్గంతో పాటు నిజామాబాద్ పార్లమెంట్ అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు ఆమోదయోగ్యమైన రీతిలో ఆశించిన దాని కన్నా మంచి స్పందన వస్తుందని నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ మెంబర్ షిప్ ఎన్రోల్మెంట్ కో ఆర్డినేటర్ ముహమ్మద్ అవేజ్ తెలపడం జరిగింది. కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న వారికి 2 లక్షల రూపాయల భీమాను కల్పిస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోరుట్ల మండలం అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్య నారాయణ,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,దుర్గం శేఖర్,బెజ్జరపు శ్రీను, ఆఫీజ్ ,బూర్గుల శ్రీహరి, గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్,నక్క నర్సయ్య,గౌతం రెడ్డి,రమేష్,శేఖర్, లక్ష్మారెడ్డి,మోహన్ రెడ్డి,అశోక్, రాజ్ కుమార్, స్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



కోరుట్ల,డిసెంబర్ 26 ( ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పట్టణంలోని అంబేడ్కర్ నగర్ నాలుగవ వార్డ్ లోని మాతృభూమి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లోని నిరుపేద కుటుంబానికి చింతల రాజం అనే వ్యక్తి 23 తేదీన అకాల మరణం చెందడం వలన ఆ కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయింది. అంత్యక్రియలు చేయడానికి మాతృభూమి ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అంత్యక్రియలు పూర్తిచేశారు. ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు యాభై కేజీల బియ్యం పప్పు మరియు ఇతర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు అలాగే ఇంకా ఎవరైనా దాతలు వుంటే ముందుకు వచ్చి ఆ కుటుంబానికి అండగా ఉండాలని కోరురు అలాగే ఎల్లప్పుడూ యూత్ సభ్యులు వారికి అండగా ఉంటామని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతున్న మాతృభూమి ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తమకు తోచిన సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దళిత సమైక్య సమితి మరియు తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం హరీష్,వంక ప్రశాంత్,వంక సాయికిరణ్,వంక సాయికృష్ణ,వంక కళ్యాణ్,దర్శనం సాయిరాం,బెక్కం అంజయ్య, తాళ్ళపెల్లి కృష్ణ,గజ్జెల చెన్న,శనిగారపు శేఖర్,వంక సాయికుమార్,వంక హరీష్, తాళ్లపల్లి రాజేష్, శనిగారాపు రమేష్, శనిగారపూ శ్రీకాంత్,రామిండ్ల అవినాష్, తాళ్లపల్లి మధు,వంక శ్రీకాంత్, గడ్డం చక్రపాణి, చిట్యాల కిరణ్,బాపురపు విక్రమ్, తాళ్లపల్లి రవి,వంక శంకర్,వంక రాందాస్ పాల్గొన్నారు.

## తల్లాడలో వాజ్ పేయి జయంతి వేడుకలు..



తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజా పాలన న్యూస్): మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి వేడుకలు శనివారం తల్లాడలో నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు ఆపతి రామారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు నంబూరి రామ లింగేశ్వరరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలు నాయకులు వాడవల్లి నాగేశ్వరరావు, కృష్ణారావు,

# యుయస్పీసి ఆధ్వర్యంలో డిసెంబర్ 28 న జరిగే సచివాలయం ముట్టడిని విజయవంతం చేయండి

### టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ



బోనకల్ ,డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: నూతన జిల్లాలకు ఉపాధ్యాయుల కేటాయింపులో స్థానికతను విస్మరించి వేలాది మంది ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాల నుండి బలవంతంగా వేరే జిల్లాలకు కెటాయించటాన్ని నిరసిస్తూ, బలవంతపు బదిలీలకు బలి అయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత ఉపాధ్యాయులు డిసెంబర్ 28న సచివాలయం ముట్టడించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు నిచ్చింది. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమి పరిస్థితిని, అధికారుల వైఖరిని సమీక్షించించి, ఉపాధ్యాయుల ఆందోళనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా జిఓ 317ను విడుదల చేయడాన్ని బోనకల్ మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, టీఎస్ యుటియఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమానికి, ఆవిర్భావానికి మూలమైన స్థానికత ప్రస్థావనే జిఓలో లేకపోవటం, ఉపాధ్యాయులు స్వంత జిల్లాలను వదిలి బలవంతపు బదిలీతో వేరొక జిల్లాలో స్థానికేతరులుగా శాశ్వతంగా పనిచేయాల్సిరావటం దురదృష్టకరం ,ఉపాధ్యాయ సంఘాలతో విద్యామంత్రి జరిపిన సమావేశంలో ఒక్క సంఘం మినహా అన్ని సంఘాలూ ఏకాభిప్రాయం వ్యక్తం చేసినప్పటికీ ఏ ఒక్క అంశాన్నీ పరిగణనలోకి తీసుకోకుండా ఏక పక్షంగా వ్యవహరించటం దుర్మార్గం అని వేర్వేరు జిల్లాలకు కెటాయించబడిన భార్యాభర్తలను ఒకే జిల్లాకు బదిలీ చేస్తామని జిఓలో పేర్కొన్నారు. జిల్లాల కెటాయింపు పూర్తైన వెంటనే అప్పీల్ చేసుకోమన్నారు. పలు జిల్లాల్లో సీనియారిటీ జాబితాల తయారీలో అవకతవకలు జరిగాయనీ జిల్లాల కేటాయింపులో వలువురికి అన్యాయం జరిగింది. వాటిపై అప్పీల్స్ పెట్టుకోమన్నారు కానీ వాటిని వేటినీ పరిష్కరించకుండానే పాఠశాలల కెటాయింపు ప్రక్రియ ప్రారంభించారు. పరస్పర బదిలీలకు అవకాశం ఇస్తామని, స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ జోనల్ క్యాడర్ గా మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో ప్రకటించారు. కానీ అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వలేదు. జిల్లాల అలొకేషన్ మాత్రమే ఇప్పుడు చేస్తాము. వేసవిలో సాధారణ బదిలీల సందర్భంలో పాఠశాలల కెటాయింపు ఉంటుందని నమ్మబలికి ఇప్పుడు శాశ్వత ప్రాతిపదికన పాఠశాలల కెటాయింపు చేస్తున్నారు. తద్వారా కొత్త జిల్లాలో స్టేషన్ సీనియారిటీ, సర్వీసు సీనియారిటీ నష్టపోతున్నారు. ఈసమస్యలన్నింటినీ ఎప్పటికప్పుడు సిఎస్ మరియు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపద్యంలో ఉపాధ్యాయుల ఆందోళనను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాస్తవికతతో సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుయస్పీసి ఈనెల 28న ఉదయం సచివాలయం ముట్టడికి పిలుపు నిచ్చింది. జిఓ నెం. 317 వల్ల అన్యాయానికి గురైన ఉపాధ్యాయులు అందరూ కోవిడ్ ప్రొటోకాల్స్ పాటిస్తూ పెద్దసంఖ్యలో సచివాలయం ముట్టడికి తరలిరావాలని యుయస్పీసి పిలుపునిస్తున్నది. విడుదల చేసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి. ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, కోశాధికారి ఆలస్యం పుల్లారావు, మండల ఉపాధ్యక్షులు కంభం. రమేష్, ఉపాధ్యక్షురాలు పి.సుశీల, శ్రీనివాస రావు, పి గోపాల్ రావు, ఎంసిఆర్ చంద్ర ప్రసాద్, కే అనిల్ కుమార్, కే.,సౌభాగ్యలక్ష్మి, కే నాగలక్ష్మి, యూపీఎస్సీ నాయకులు బానోత్ రమేష్, సత్యజిత్, యాకూబ్ పాషా, తదితరులు ఉన్నారు.

## సిపిఎం జిల్లా రెండొవ మహాసభ విజయవంతం




మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 26, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా సిపిఎం పార్టీ నిర్వహించిన జిల్లా రెండవ మహాసభ ఆదివారం విజవంతం గా ముగిసింది. రైతాంగ సమస్యల పై సుదీర్ఘంగా మాట్లాడినకమ్యూనిస్టు నేతలురైతంగాన్ని మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. రైతుల పంటలను కొని, మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. అర్పించారు. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, బొజ్జ బిక్షమయ్య లు హాజరయ్యారు. ముందు గాజిల్లా కేంద్రంలోని కామ్రేడ్ కనికరపు రాజన్న, పోతు శంకర్ నగర్ లో ప్రారంభం జరగగా సిపిఎం పార్టీ జెండాను జిల్లా సినియర్ నాయకులు సత్యనారాయణ ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రారంభ సభలో ప్రజా పోరాటంలో, రైతంగా పోరాటంలో అమరులైన రైతన్నలకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు నివాళిలు అర్పించారు. ముఖ్య అతిధిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, బొజ్జ బిక్షమయ్య లు మాట్లాడుతూ... దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యం ప్రజలపై అధిక భారం పెంచుతుందని ,పెట్రోల్, డెజిల్ ధరలు అదే విదంగా



నిత్యావసర ధరలు పెంచుతు ప్రజలను దోచుకుం టున్నారని విమర్శించారు. కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలు అన్నింటిని ప్రైవేట్, కార్పొరేట్స్ లకు కట్ట బెట్టే ప్రయత్నం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక హామీలు ఇచ్చిందని ,. ఏడు సంవత్సరాలు గడిచిన ఇప్పటి వరకు ఏ హామీలను కూడా నెరవేర్చలేదని అన్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలల్లో పోడు చేసుకుంటూ, సాగుచేసు కుంటూన్న గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించిన ప్రభుత్వం ఇప్పుడు పొడుభూముల దరఖాస్తుల ప్రక్రియలో కొన్ని గ్రామాల పేర్లను తొలగించిదని మండిపడ్డారు. దింతో గుంట భూమి లేని నిరుపేద గిరిజనులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలా విధానాలను తిప్పికొట్టే అందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ పిలుపు ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కమిటీ సభ్యులు ప్రకాష్, అశోక్, రాజేశ్వరీ, దుంపల రంజిత్ కుమార్, పున్నం, చందు,మహేష్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు..

## క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు, బట్టలు పంపిణీ...



ఎర్రుపాలెం డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉన్న సందర్భంలో గుంటుపల్లి గోపవరం గ్రామంలో ఉన్నటువంటి చిన్నపిల్లలు తమ తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులు దాచుకొని క్రీస్తు పంచిన ప్రేమను నలుగురికి పంచాలని ఉద్దేశంతో క్రీస్తు బాటలో పయనిస్తూ క్రీస్తును అనుసరిస్తూ నిజమైన మానవత్వం, అంటే బట్టలు లేని వారికి బట్టలు ఆహారం లేని వారికి ఆహారం అందజేయడమే నిజమైన భక్తి అని పవిత్ర గ్రంథం సెలవిస్తుంది. దాన్ని అనుసరిస్తూ కొంత మంది పిల్లలు కలిసి తల్లిదండ్రులు లేని బిడ్డలకు వస్త్రాలను గర్భిణీ స్త్రీలకు పండ్లు, వలస కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు మహేశ్వరి, అరుణ, మాణిక్యారావు, వంశీ , అభినయ్, స్వీటీ , హిందు, శివ, మదర్ తెరిసా సేవా సంస్థ సభ్యులు అధ్యక్షులు ధర్మరాజు సహాయ సహకారాలతో క్రీస్తు ప్రేమను చాటి చెబుతూ క్రీస్తు బాటలో పయనిస్తు, ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో మదర్ తెరిసా సేవా సంస్థ ద్వారా జరుగుతాయని ధర్మరాజు పేర్కొన్నారు.



## వివాహానికి హాజరైన సి యల్ పి నేత భట్టి విక్రమార్క



బోనకల్ , డిసెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని కలకోట గ్రామపంచాయతీలో ఒకటో వార్డు మెంబర్ ఇటుకాల వెంకట నరసమ్మ,వెంకటేశ్వర్లు కుమారుని వివాహ వేడుకకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క హాజరై వధూవరులైన రామకృష్ణ, వరలక్ష్మి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, సర్పంచ్ యంగల దయామణి, గ్రామకాంగ్రెస్ శాఖ బాద్యులు చావా లక్ష్మీనారాయణ,తోటపల్లి దావీదు, యంగల అమరయ్య,బందెల ముత్తయ్య యూత్ కాంగ్రెస్ కమిటీ మధిర నియోజకవర్గ సెక్రటరీ యమాల రవి,ఎస్ఎంసి చైర్మన్ రత్నాకర్,రవి,చావా నరేష్, షేక్ మోదీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి గడ్డం శైలజ ప్రథమవర్ధంతి

**వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 26 డిసెంబర్ ప్రజాపాలన : మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి గడ్డం శైలజ ప్రథమ వర్ధంతిని నిర్వహించామని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి ఆత్మ కు శాంతి కలగాలని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కామిడి చంద్రకళ, కమాల్ రెడ్డి, అనంత్ రెడ్డి, ఎర్రవల్లి జాఫర్, వెంకట్ రెడ్డి, రఘుపతి రెడ్డి, చాపల శ్రీనివాస్ ముదిరాజ్, బాలకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి : భీమిని ఎస్ ఐ ఆసరి కొమురయ్య



బెల్లంపల్లి: డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామీణ ప్రాంతాల్లోని యువత, విద్యార్థులు అన్నీ రంగాల్లో ముందు ఉండాలని భీమిని ఎస్సై అసరి కొమురయ్య అన్నారు. ఆదివారం నాడు భీమిని మండలం బిట్టూరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజారం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యువకులకు క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. సోషల్ మీడియాని యువకులు ఎక్కువగా ఉపయోగిస్తున్నారని ఒక మతానికి గాని ఒక వర్గానికి రెచ్చగొట్టే వ్యాఖ్యలు సోషల్ మీడియా ద్వారా పంచుకోవడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు క్రీడా పరికరాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గడ్డం ఎల్లా గౌడ్ , హెడ్ కానిస్టేబుల్ సత్యం, తదితరులు , పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలన్నీ నేరుగా లబ్ధిదారుల ఇంటికే చేరవేత



కోరుట్ల,డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి):ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మంది పేదలకు ఆసరాగా నిలుస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పేదల అభ్యున్నతికి పాటు పడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని కల్లూరు గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలియజేశారు. కల్లూరు గ్రామంలో ఉన్నటువంటి చాలా మంది లబ్ధిదారులకు స్వయంగా ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు చేతుల మీదుగా అందించడం జరిగిందని,మిగితా లబ్ధిదారులకు ఆదివారం రోజున గ్రామంలోని సల్ల ఆదిరెడ్డి అనే ఒక లబ్ధిదారునికి సర్పంచ్ స్వయంగా వారి గృహానికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధికి చెందిన చెక్కును అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగాధర్, సల్ల శ్రీజ ,టిఆర్ఎస్ పార్టీ మహిళా ప్రతినిధి సిహెచ్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు పాల్గొన్న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



మధిరడిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలంలో మరియు మధిరలో లో పలు వివాహ శుభకార్యాలకు హాజరైనారు సిరిపురం గ్రామంలో కనక పూడి అబ్రహం మనుమడు మనం మనుమరాలు నూతన వస్త్రాలంకరణ ఈ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో లో జిల్లా అధికార ప్రతినిధి వేమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు కౌన్సిలర్ కోన దని కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా అప్పారావు కర్ణాటక రామారావు పారుపల్లి విజయ్ కుమార్ దుంప వెంకటేశ్వర్ రెడ్డి వనమా పిచ్చయ్య దా రా బాలరాజు అద్దంకి రవి కుమార్ కనక పూడి కరుణాకర్ ఆదిమూలం శ్రీనివాస్ మిరియాల చక్రి తదితరులు పాల్గొన్నారురామారావు

## కార్మికులందరు ఇశ్రమ్ ను సద్వినియోగం చేసుకోండి



జగిత్యాల, డిసెంబర్, 26 ( ప్రజాపాలన ప్రతినిధి): భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరు ఇశ్రమ్ ను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంబు కొమురయ్య కోరారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సంబు కొమురయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల ప్రమాదాలలో భవన నిర్మాణ రంగంలోనూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇశ్రమ్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇశ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకొనే కార్మికులలో ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల భీమా, అంగవైకల్యం సంభవిస్తే 1 లక్ష పరిహారం లభిస్తుందని కొమురయ్య తెలిపారు. ఇశ్రమ్ ను ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని పని ప్రదేశాల్లో భౌతిక దూరం పాటించాలని కరోన నిబంధనలను పాటించాలని కోరారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## ఎర్రుపాలెం మండల పరిధిలో పలు గ్రామాలలో శుభకార్యాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



ఎర్రుపాలెం డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. మొదటిగా ఆత్మీయ పలకరింపు లో భాగంగా %=ా% శ్రీను గారి కుటుంబంను పలకరించడం జరిగింది. అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బనిగండ్లపాడు క్రైస్తవ సోదరులు ఏర్పాటు చేసినటువంటి వన సమారాధన కి హాజరైనారు. అనంతరం కొత్తగా వివాహం అయిన టువంటి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ చైర్మన్ చిత్తూర్ నాగేశ్వరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరావు, మధిర మాజీ మార్కెట్ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ శ్రీమతి దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు సర్పంచ్ జంగా పుల్ల రెడ్డి, అప్పారావు, కోట శ్రీనివాసరావు, పెరుగు రామకృష్ణ, పురుషోత్తం రాజు, ఎంపీటీసీలు సంక్రాంతి కృష్ణారావు, షేక్ మస్తాన్ వలీ, కత్తులు యన్నం సత్యనారాయణ రెడ్డి, సగ్గుర్తి కిషోర్ బాబు, మేడ్డిగుద్దల వెంకయ్య, యువజన మండల అధ్యక్షులు కొండెపాక సాంబశివరావు, దేవరకొండ రవి, హుస్సేన్, మహిళ మండలి శీలం ఉమా మహేశ్వరి, చిన్నం రాము, షేక్ హుసేన్, బుర్రా నారాయణ, శ్రీ పాలశెట్టి తిరుపతి రావు, ఎస్సీ సెల్ ఇనపనూరి భాస్కర్, పల్లెకంటి సుధీర్, షేక్ బాబుషా, కో ఆప్షన్ సభ్యులు విద్యార్థి విభాగం మగినం పౌలురాజ రాజు, పెనుగొండ రవి, అయ్యవారి గూడెం సొసైటీ డైరెక్టర్ మొండ్రు మోక్షం, అధ్యక్షులు గ్రామ శాఖ వెదురు రామ్ రెడ్డి, బాలచౌరి షేక్ బాజీ, బుడిగెలి ప్రకాశ్, మాజీ ఎంపిటిసి నీలం రవి, కాపు వర ప్రసాద్, స్టాలిన్ కార్యకర్తలు, టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు**



బోనకల్ డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: మిర్చి తోటలో తెల్ల నల్ల తామర పురుగు కొత్త వైరస్ సోకి దెబ్బతిన్న మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం తో ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ తో ఈనెల 28 వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు .బోనకల్లు మండలం లో తూటికుంట్ల, లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్ గార్లపాడు, రావినూతల, బోనకల్, ముష్టికుంట్ల,ఆల్లపాడు,చిరునోవ్వుల, చొప్పకట్లపాలెం తదితర గ్రామాల్లోని మిర్చి తోటలను ఏ ఐ కే ఎస్ జిల్లా సమితి బృందం పరిశీలించి రైతులకు ఖర్చయిన పెట్టుబడి, జరిగిన నష్టం వివరాలను తెలుసుకున్నారు. అనంతరం రైతులతో జరిగిన సమావేశంలో కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయం ముట్టడి జరుగుతుందని కనుక బోనకల్ మండలం మిర్చి రైతులు ముట్టడి కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. గతంలో జరిగిన నకిలీ విత్తనాలు, కల్తీ మందుల విషయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పోరాడి రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో సఫలీకృతం అయ్యిందని గుర్తు చేశారు. మిర్చి రైతులు ఎకరాకు పరిహారం లక్ష రూపాయలు ఇచ్చే అంతవరకూ పోరాటం ఆగదని పోరాటంలో రైతులందరూ కచ్చితంగా భాగస్వామ్యం కావాలని మిర్చి రైతులను కోరారు. బోనకల్లు మండలంలోని రైతులకు నిత్యం వెన్నంటి ఉండే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అభివృద్ధికి మండల ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు, సిపిఐ బోనకల్లు మండల కార్యదర్శి యంగల ఆనందరావు,రైతులు కురిసేటి సంగయ్య, చింతలచెరువు మదరయ్యా, పుచ్చకాయల చిన తిరుపయ్య, షేక్ బుడేమియా,షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: జనసేన పార్టీ మధిరనియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్



బోనకల్, డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో మిర్చి పంటలో కొత్తరకం వైరస్ సోకి నష్టపోయిన మిర్చి పంటలను ఉద్యానవన శాస్త్రవేత్తలు వెంటనే పరిశీలించి నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మధిర నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండలం లోని రావినూతల ,జానకిపురం నారాయణపురం ఆళ్లపాడు ,పెద్ద బీరవల్లి ,గ్రామాల్లో జనసేన బృందంతో పర్యటించి వైరస్ సోకిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు గడ్డు కాలం నడుస్తుందని గత సంవత్సరంలో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని , ప్రభుత్వం చేతగానితనం వల్ల రైతులు తీవ్ర నష్టాన్ని చూశారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు కొద్దో గొప్ప ఆశలు పెట్టుకున్నారని కానీ వేరే రూపంలో వారి ఆశలు అడియాశలయ్యాయి అన్నారు. 15 రోజుల నుండి జిల్లాలోని పలు గ్రామాల్లో ఈ వైరస్ రూపంలో పని చేస్తుందని కానీ ప్రస్తుతం తన రూపం మార్చుకుని పోత పిల్లలపై ప్రభావం చూపుతూ వాటిని రాలుస్తూ అని అన్నారు.సందర్శించిన మిర్చి తోట నుండి ఉద్యానవన ఉప సంచాలకులు తో ఫోన్లో మాట్లాడుతూ ఇప్పటికైనా ఉద్యానవన శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఈ వైరస్ నివారణ కోసం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఎప్పుడు రైతుల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పోరాడుతూ ఎప్పుడు జనసేన పార్టీ రైతులకు అండగా ఉంటుందని నష్టపరిహారం రైతులకు చెల్లించలేని క్రమంలో రాబోయే రోజుల్లో రైతులకు అండగా రూపకల్పన దాల్చి ఉద్యమం సాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గం జనసేన పార్టీ విద్యార్థి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గంధం ఆనంద్, వేముల వినయ్ కుమార్, బోనకల్ మండలం నాయకులు షేక్ జానీ భాష ,ఎస్ కే బాజీ బాబా ,కోసూరు అశోక్ ,ఇసుకల రాజకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి గడ్డం శైలజ ప్రథమ వర్ధంతి

**ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి**



వికారాబాద్ బ్యూరో 26 డిసెంబర్ ప్రజాపాలన : మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి గడ్డం శైలజ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ధారూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం శైలజ మరణం మమ్మల్ని ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఆమెట పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోలుకుంద సంతోష్ మాజీ జడ్పీటీసీ రాములు సర్పంచ్ లు పాండునాయక్ అనిల్ ఎంపీటీసీ తోట రవి నాయకులు బుజ్జయ్య గౌడ్ బాబాఖాన్ మాన్ సింగ్ నారాయణరెడ్డి కిషోర్ గఫార్ హమ్మయ్య బాలకృష్ణ కిరణ్ చింతకుంట మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే. డా. సంజయ్

జగిత్యాల, డిసెంబర్ 26 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ పావని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 18 మంది నిరుపేదలకు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేసినారు. అనంతరం వారికి ఉచిత కళ్ళ అద్దాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్, భోగ ప్రవీణ్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు వోల్లెం మల్లేశం, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శీలం సిద్ధారెడ్డి 10 వ వర్ధంతి



డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి : మండలంలోని ఆదివారం ఉదయం 10 గంటలకు బనిగండ్లపాడు గ్రామంలో కీర్తిశేషులు మాజీ మంత్రి శీలం సిద్ధారెడ్డి గారి 10 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి,గ్రామ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి,పుస్తకావిష్కర్త కుదుముల వెంకట్రామిరెడ్డి, భారత్ వెంకటరెడ్డి, శీలం చెన్నారెడ్డి, నాయకులు కడియం శ్రీనివాసరావు, శీలం ప్రతాప్ రెడ్డి, శీలం నర్సిరెడ్డి, వేమిరెడ్డి రామ్ రెడ్డి,వి వెంకట్ రెడ్డి, కె లక్ష్మణ్,పి వెంకటేశ్వర్లు, సరోజిని,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ కాలనీ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో చెరుకుల శ్రీకాంత్ నివాసంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు లో పాల్గొన్న కాలనీ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఏసుప్రభు ఈ లోకంలో అవతరించి ప్రపంచ మానవాళికి మంచి సందేశమిచ్చారు ప్రేమానురాగాలతో జీవించాలని అన్నారు శాంతి మార్గాన్ని చూపించారు దేశ ప్రజలందరూ సోదర భావంతో బతకాలని అన్నారు శాంతి సద్భావన ప్రతి ఒక్కరు లోనే ఉండాలని అన్నారు ఆయన పుట్టిన రోజు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాయుడు ,యువజన విభాగం అధ్యక్షులు కె రాముయాదవ్, సాయి కుమార్ గౌడ్, వాసు, ఎండి సలీం, శ్యామ్ కుమార్, పైల్వాన్ సాయి తేజ, గిరిబాబు, చంద్ర శేఖర్ యాదవ్, అశోక్, లవణ చారి, సురేష్, గోవింద్, రాజేష్, కాలనీ పెద్దలు యువజన నాయకులు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు చెరువుల శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని 11వ వార్డ్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి రహీమ్ తండ్రి నసిరుద్దీన్ మరియు చింతకుంటవాడ చెందిన మున్సిపల్ ఎంప్లాయిస్ గోపాల్ తండ్రి నర్సయ్య అకస్మాత్తుగా మరణించడంతో వారి కుటుంబాన్ని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట స్థానిక కౌన్సిలర్ నక్క జీవన్ కుమార్ కాంగ్రెస్ నాయకులు బొల్లారపు గిరిధర్ బదుగు రాజేందర్ అల్లాల రమేష్ రావు రమణ రావు బొల్లి శేఖర్ యూత్ సభ్యులు శివక్రిష్ణ బాబా రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా గాలిపెల్లి నర్సయ్య



జగిత్యాల, డిసెంబర్ 26 ( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కెమిస్ట్ %ం% డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా గాలిపెల్లి నర్సయ్యఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శి పాత్రేపు శంకర్, కోశాధికారి గా వడ్లకొండ రవీందర్ లు గెలుపొందారు. ఆదివారం ఐఐటి చుక్క రామయ్య పాఠశాలలో ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా గాలిపెల్లి నర్సయ్య మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు తన శాయశక్తులా సంఘానికి, సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నర్సయ్య కు జిల్లా కెమిస్ట్ డ్రస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి, అభినందించారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..


బిఎన్.రాములు

## ముద్రలు

పచ్చదనం అంటే యిష్టం. మోతె చెరువుకు స్నానానికి వెళ్లే వాడిని. కొత్త నీళ్ల వల్ల జలుబు చేసేది. ఈత నేర్చుకోవడానికి ఎండిన సొరకాయకు చిక్కం అల్లి వీపుకు కట్టుకునేవాళ్లం. నీళ్ల ప్రాణగండం ఉందని ఎవరో చెప్తే అమ్మ భయపడి భయపెట్టేది. రెండు సార్లు అట్లే అయింది. ఈత వచ్చినా పై నుండి ఫ్రీగా నీళ్లలో దూకడానికి యిప్పటికీ సంకోచమే.

ఏటా జగిత్యాలకు ప్రభాత్ సర్కస్ వంటివి, సురభి నాటక కంపెనీలు వచ్చేవి. వచ్చి రెండు నెలల దాకా ఉండేవి. మిషన్ కాంపౌండ్‌లో, తాహసిల్ ఆఫీస్ వెనుక సర్కార్ దవాఖానా వెనుక ఖాళీ స్థలంలో విడిది చేసేవారు. అవి నడిచినంత కాలం సిన్మా టాకీసులు కూడా కళకళలాడేవి. వీర జగ్గడు, కోట వీరుడు సిన్మాలు 40 రోజులు నడిచాయి. నేను పెద్ద పులులు, సింహాలు, ఏనుగులు, గుర్రాలు మొదలైన వాటిని సర్కస్‌లోనే చూశాను. తహసీలు ఆఫీసు వెనక, స్కూలు గ్రౌండు దగ్గర, మిషన్ కాంపౌండ్, అయ్యోరు కుంట, పాత బస్టాండు సమీపంలో ఉన్న ఖాళీ స్థలాల్లో వీటిని ప్రదర్శించేవారు. సర్చిలైటు ఎన్నో ఊళ్లకు కన్పించే పరమాద్భుతం. సురభి నాట కంపెనీవాళ్ళు వాళ్లే ప్రచారానికి తిరిగేది. వాళ్ళే రాత్రి వేషాలు వేసేది. ఎడ్లబండ్లలో వచ్చి చూసివెళ్లేవాళ్ళు. జగిత్యాల 130 గ్రామాలకు కేంద్రం.

1959 అక్టోబరు మొదటి వారంలో దీపావళికి ముందు నేను 5వ తరగతి చదువుతున్నప్పుడు జగిత్యాల అంగడి బజారులో ఒక ప్రదర్శన జరిగింది. మూడు రోజుల పాటు సైకిల్ నుంచి కాలు కిందపెట్టకుండా దానిమీదే తిరుగుతూ గడపడం. ఆ సైకిల్‌కు స్టాండు, మడ్‌గడ్, గేర్‌కేస్ లేవు. సైకిల్ నడుపుతూనే, కాలు కింద పెట్టకుండా స్నానం, భోజనం అన్నీ కానిచ్చేవాడు. అదొక సాహసం. బడి నుండి రాగానే అక్కడే ఉండేవాన్ని.

మర్కజి బడిలో 5వ తరగతి చదువుతున్నప్పుడు కలరా నిరోధక ఇంజక్షన్లు ఇచ్చారు. మూడురోజులు జ్వరం వచ్చింది. మశూచి టీకాలు ఇవ్వడంతో చాలామందికి జ్వరం వచ్చేది. నాకు చిన్నప్పుడే మశూచి కావడంవల్ల పెద్దగా జ్వరం రాలేదు. కలరా టీకాలు, మశూచి టీకాలు ఇస్తున్నారని తెలిసి చాలామంది గోడదూకి పారిపోవడం, బడికి ఎగగొట్టడం జరిగింది. తోటి విద్యార్థులను ఇంటికి పిలిపించి, స్కూల్లో టీకాలు వేయించారు. 1959 నవంబరు మొదటి వారంలో అంగడి బజారులో "సాధన శూరులు" ప్రదర్శన నిర్వహించారు. సాధన శూరులు గొప్ప కళాకారులు, పద్మశాలీలను మాత్రమే బిక్ష అడిగి, విరాళాలడిగి జీవిస్తారు. ప్రతి ఏటా ఒకటి రెండు రోజులు ఈ ప్రదర్శన నిర్వహించేవారు. ప్రదర్శన యిచ్చేముందే పద్మశాలీ పెద్దల్ని కలిసి యింటింటికి యింత విరాళం అని వసూలు చేసేవారు. అదొక సంప్రదాయం అని అమ్మకూడా యిచ్చేది. సాధన శూరులు నీళ్లలో పసుపు కలిపి ఒక బిందెలోంచి యింకో బిందెలో పోసేవాళ్లు. సున్నం కలిపి ఎర్రగా చేసేవాళ్లు. తిరిగి పసుపు, సున్నం నీళ్లను వేర్వేరుగా చేసి చూపేవాళ్లు. తేలికైన చొప్పబెండ్ల పల్లకిలో ఊరేగేవారు. ఒక గుంజకు కట్టేస్తే మరో గుంజకు తేలేవాళ్లు ఇట్లా ఎన్నో...స్కూలుకు వెళ్ళి వచ్చేటప్పుడు తోవలో అప్పుడప్పుడు గారడీ ఆటల వాళ్లు డమరుకం కొడ్తూ ఆటల ప్రదర్శన యిచ్చేవాళ్లు. నోట్లో మూడేసి కత్తులు కుచ్చుకోవడం, పిల్లవాడు కుందేలు కావడం, కుందేలు పిల్లవాడు కావడం, పిల్లవాడి మెడ తెగి రక్తం కారడం, తిరిగి బాగవడం, ముంగిస, పాము పొట్లాడం ముంగిస కొరికిన పాము తల మళ్ళీ మంచిగవడం, చింపిన పంచె మళ్ళీ అతికించినట్టు యివ్వడం, తాయెత్తులు అమ్మడం, విరాళాలు అడగడం, నాగుపాములతో నాగిని ఊదుతూ పాడడం, దాన్ని తిప్పడం.

దొమ్మరివాళ్ళు పెద్ద కొంకబొంగు మీద పాకి బొంగు కొనను చేరి బొంగును బొడ్డులో ఉంచుకొని బొంగరంలా తిరగడం, కింద ఉన్నతను తన బొడ్డు పంచె మీద, చేతిమీద ఆ బొంగును నిలపడం వంటి ఆటలు ఒళ్లు గొగుర్పొడిచేవి.

ఒక సాహసి బహుశా స్కూలుకే వచ్చి ప్రదర్శించాడు. కంటి రెప్పలతో పెద్ద గుండురాయిని లాగడం, చేతుల సాయం లేకుండా గొంతుతో పెద్ద ఇనుప కడ్డీని వంచడం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# స్వామి అయ్యప్ప దేవాలయంలో ముగింపు ఉత్సవాలు భాగంగా అవార్డు కార్యక్రమం



మధిర డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో లడక బజారు లో ఉన్న స్వామి అయ్యప్ప దేవాలయంలో మండల14 పూజ కార్యక్రమం లో భాగంగా స్వామి అయ్యప్ప దేవాలయంలో ట్రస్ట్ చలవాది ధర్మారావు శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో సేవ పురస్కారం అవార్డు భాగంగా అనేక సేవా కార్యక్రమాలు చేసిన స్వామి అయ్యప్పలు అన్నదాన వితరణ భక్తులు సి వేలి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అదే విధంగా ప్రతి బుధవారం బుధవారం పడిపూజ కార్యక్రమం లో భాగంగా భజన మండలి భాగంగా ఉదయ స్తోత్రం పూజలు నుంచి పాల్గొన్న సేవా కార్యక్రమంలో సేవా పుష్క వాళ్లు చలవాది గారి చేతుల మీదగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి చేతుల మీదగా గా పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు పురస్కార్ అవార్డు వారి చేతుల మీదగా అందుకున్న స్నేహ అండ్ ప్రజా పాలనవిలేకర్ శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ మండల పూజా కార్యక్రమంలో భాగంగా స్వాములు అందరూ దిగ్విజయం చేసినందుకు అలాగని ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలిపారు అనంతరం స్వామి అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా చలవాది శ్రీనివాస్ ధర్మారావు వారు మాట్లాడుతూ 14 మండల పూజా కార్యక్రమం లో భాగంగా స్వామి అయ్యప్ప భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ స్వామి అయ్యప్ప సేవలో కార్యక్రమంగా ప్రతి ఒక్కరు అయ్యప్ప స్వామి సేవకు పాత్రులై అయ్యప్ప మండల పూజా కార్యక్రమంలో గా భాగంగా ప్రతి ఒక్కరు వారి వారి ఎంతపని ఉన్నా స్వామి అయ్యప్ప దేవాలయానికి వచ్చి మండల పూజ కార్యక్రమం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ధన్యవాదాలు తెలిపారు అనంతరం సేవా పురస్కారాన్ని పేరుపేరునా అవార్డులకు ముందు ముందు 15 మండల పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరపాలని తెలిపారు ఈ కార్యక్రమం లో లో వంకాయలపాటి నాగేశ్వరావు నాగభూషణం భక్తులు శ్రీనివాస్ జగన్ మోహన్ రావు మురళి సుబ్బారావు సూర్యనారాయణ దుర్గారావు శ్రీధర్ గురు స్వాములు మాలాధారణ భక్తులు పాల్గొన్నారు.





# స్థానిక కేడర్ల సంస్థ మరియు నియంత్రణ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఆర్డర్ 2018 ప్రకారం కెటాయింపులు

హైదరాబాద్ 26 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి:స్థానిక కేడర్ల సంస్థ మరియు నియంత్రణ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఆర్డర్ 2018 ప్రకారం కొత్త వ్యక్తులకు కేటాయింపులను సంబంధిత శాఖ అధికారులు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు కార్యాలయాలపై శ్రద్ధ వహించాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీచేశారు. టెక్నికల్ ఆఫీసర్స్ జోన్ 5 కి చెందిన 17 మంది జోన్ 6 కి చెందిన 25 మంది, జోన్ 6 కి చెందిన 248 అసిస్టెంట్ ఇంజనీర్ లు, జోన్ 6 కి చెందిన 161 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ కు డిసెంబర్ 24 న పంచాయతీ రాజ్ ఇంజనీర్-ఇన్-ఛీఫ్ ఆర్డర్స్ జారీ చేయడం జరిగింది.తెలంగాణ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మల్టీ జోన్-1 మరియు మల్టీ జోన్ -2 లకు కేటాయించిన అందరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, అసిస్టెంట్ ఇంజనీర్ లు మరియు టెక్నికల్ ఆఫీసర్స్ ఆర్డర్స్ నిర్దేశించినారు. ఆర్డర్స్ తీసుకున్న సంబంధిత అధికారులు భౌతికంగా నివేదించడానికి వారు ఎర్రమంజిల్ కాలనీ లోని ఇంజనీర్ -ఇన్ -ఛీఫ్ కార్యాలయానికి రావలసిన అవసరం లేదని ఉద్యోగుల కు స్పష్టం చేశారు.ఆర్డర్స్ తీసుకున్న వారు నిర్ధారించిన సంబంధిత కార్యాలయంలో మాత్రమే జాయినింగ్ రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.వారి జాయినింగ్ రిపోర్టులన్నీ తప్పనిసరిగా ఎర్రమంజిల్ కాలనీ లోని ఇంజనీర్-ఇన్-ఛీఫ్ కార్యాలయం కు సమర్పించాలని వివరించారు. మరియు దాని కాపీతో సూపరింటెండెంటింగ్ కార్యాలయంలో (ప్రస్తుతం వారి పని ప్రదేశాలు) సమర్పించాలని సూచించారు.తదుపరి ఏకీకృత జాయినింగ్ రిపోర్టులను కేడర్ వారీగా అంటే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, అసిస్టెంట్ ఇంజనీర్ లు మరియు టెక్నికల్ ఆఫీసర్స్ లు రిఫరెన్స్ మరియు ఉత్తర ప్రత్యుత్తరాల కోసం (కరస్పాండెన్స్) కోసం ఒక ప్రతి (జిరాక్స్ సెట్‌ను ఉంచుతూ ఒక ప్రత్యేక దూత (మెసెంజర్) ద్వారా ఎర్రమంజిల్ కాలనీ లోని ఇంజనీర్-ఇన్-ఛీఫ్ కార్యాలయానికి ఒరిజినల్ జాయినింగ్ రిపోర్టులను సమర్పించాలని సూచించారు.

# హై కోర్ట్ ఆదేశాలతో న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు: వెల్గటూర్ ఎస్.ఐ నరేష్



వెల్గటూర్, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూర్ మండలంలో కొత్త సంవత్సర వేడుకలు జరుపుకునె నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు కొత్త సంవత్సర వేడుకలపై తెలంగాణ ప్రభుత్వం నిబంధనల ఉత్తర్వులు జారీ చేసినందున డిసెంబర్ 31 నుండి జనవరి 2 వరకు ర్యాలీలు, బహిరంగ సభలు నిషేధం విధించిన దని వెల్గటూర్ ఎస్ ఐ నరేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జన సమూహం గుమిగూడి కార్యక్రమాలకు అనుమతి లేదని ఆయన పేర్కొన్నారు. కరొనా థర్డ్ వే మరియు ఓమిక్రాన్ దినదినము ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.పబ్లిక్ ఈవెంట్స్ లో భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలి లేని పక్షములో వెయ్యి రూపాయలు ఫైన్ వేస్తామని అదేవిధంగా కఠిన చర్యలు తీసుకుంటామని నిబంధనలు పాటించని వారికి కేసులు నమోదు చేస్తామని ప్రకటనలో తెలియజేశారు.

# రోడ్డు మరమ్మత్తులు వెంటనే చెప్పట్టాలి: ఎమ్మార్పీఎస్ డిమాండ్



జగిత్యాల రూరల్, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండల్ కండ్లపల్లి రాయికల్ మండల్ కిష్టంపేట్ గ్రామాల మధ్య రహదారి అత్యంత దారుణంగా గుంతలు పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ నిత్యం రాయికల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే రహదారి వెంట నిత్యం వెల్లుత్తుంటారని పూరిటీ నొప్పులతో బాధపడే గర్భిణి స్త్రీలు ఆసుపత్రులకు వెళ్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనీసం వారినైన దృష్టిలో పెట్టుకోని స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లె అనిల్ మాదిగ మారంపల్లి గంగారెడ్డి రవికుమార్ లక్ష్మణ్ రాజు సాయి కుమార్ నరేష్ దిలీప్ చందు రమేష్ కిషన్ గంగాధర్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# వరి నారు కు అడవి పందుల బెడద



వెల్గటూర్, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి). : వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో గత కొంత కాలంగా అడవి పందుల తో నానా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు ఇటీవల యాసంగి నారు పోసిన రైతుల పొలాల్లో పదుల సంఖ్యలో అడవి పందులు చేరి నారు మొలకలను తిని నష్టం చేస్తున్నాయి. ఎన్నో విధాలుగా వాటిని ఎదుర్కోవడానికి రైతులకు తెలిసిన పద్ధతులతో ఏర్పాటు చేసుకున్న అరికట్టలేకపోతున్నారు. యాసంగి నారు పెరిగే సమయంలో రైతులకు సమయంతో పాటు ఆర్థికంగా నష్టం జరుగుతుంది రైతులు నష్టపోకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# సిపిఐ కార్యాలయంలోకమ్యూనిస్టు పార్టీల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం



మధిర డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో సిపిఐ కార్యాలయంలో కమ్యూనిస్ట పార్టీల ద్వారానే రైతాంగ, కార్మిక, ప్రజాసమస్యలు పరిష్కారమవుతాయని సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు పేర్కొన్నారు. ఆదివారం సిపిఐ 96వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కార్యాలయంలో రవి బాబు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ఏర్పడి 96 సంవత్సరాల కాలంలో చారిత్రాత్మక పోరాటాలు చేసి చరిత్రలో నిలిచిందని తెలిపారు. రోజు రోజు కు ప్రజలకు సిపిఐ అవసరంగా ఎంతో పెరిగిందని, నాటినుండి నేటి వరకు సిపిఐ ప్రజా ఉద్యమంలో ఎంతో కీలకపాత్ర పోషించిందని తెలిపారు. ముందు ముందు కూడా సిపిఐ ఆధ్వర్యంలో సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లాసమితి సభ్యులు పెరుమాళ్లపల్లి ప్రకాష్ రావు, రైతు సంఘం మండల కార్యదర్శి చావా మురళి, మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామానుజం, అన్నవరపు సత్యనారాయణ, సిరివేరు శ్రీను, %ఖుఅంట% జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,%ంని% కొండా సాహెబ్, నాయకర్, ఏఐటీయూసీ నాయకులు చెరుకూరి నర్సింహారావు,బుల్లిరావు పాల్గొన్నారు.

# జై వాసవిజై జై వాసవి ఆధ్వర్యంలో లో ఆర్య వైశ్య సంక్షేమ సంఘం సభ్యులకు సన్మానం



మధిర డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఆర్య వైశ్య సంక్షేమ సంఘం సభ్యులకు పలువురు సన్మానం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్ గా ఎంపికైన "పల్లపోతు ప్రసాద రావు,"ఉపాధ్యక్షులుగా "మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు", గౌరవ సలహాదారుగా యర్రా లక్ష్మణ్" శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణ నందు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ సిద్దిశెట్టి శ్రీకాంత్ సమక్షంలో శ్రీ పల్లపోతు ప్రసాదరావు అధ్యక్షతన తెలంగాణ ఆర్యవైశ్య సంక్షేమ సంఘ కమిటీ సభ్యులను అధ్యక్షులవారు ప్రకటించినైనది, కన్వీనర్ గా పల్లపోతు ప్రసాదరావు, వైస్ ప్రెసిడెంట్ మిర్యాల కాశీ విశ్వేశ్వరరావు, గౌరవ సలహాదారులు యర్రా లక్ష్మణ్ ఎంపిక చేసినారు ఈ సందర్భంగా అధ్యక్షుల వారిని ఎంపికైన సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ల లక్ష్మీ నరసింహారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు వనమా కిరణ్ సందర్భంగా, రమాట్లాడుతూ సంఘాలు పేద ఆర్యవైశ్యులకు సేవా సహకారాలు అందించాలని ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి జనరల్ సెక్రెటరీ శ్రీ చారుగుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి, పెద్దలు ఇరుకుళ్ళ రాధాకృష్ణమూర్తి, నందిగామ పురుషోత్తం, వంగవీటి రాజశేఖర్, ఇరుకుళ్ల సురేష్, దాచేపల్లి రాము మరియు పట్టణ, మండల, మున్సిపాలిటీ, ఆర్య వైశ్య సంక్షేమ సభ్యులు మాదవరపు రమేష్, పబ్బతి రమేష్, పరిశ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# వంగవీటి మోహన రంగా కు ఘన నివాళులు అర్పించిన ఆకుల గాంధీ



మధిరడిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో కాపు సంఘం నాయకులు వంగవీటి రంగా 33 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రెండు తెలుగు రాష్ట్రల టైగర్, మున్నూరు కాపు సంఘం ముద్దు బిడ్డ వంగవీటి మోహన రంగా గారికి ఘణంగా నివాళులు అర్పించిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల గాంధీ. రంగా భౌతికంగా మన మధ్య లేకపోయినా పేద ప్రజల గుండేల్లో గూడు కట్టుకున్న మహా నాయకుడు అని అన్నారు.మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ పేద ప్రజల ఆశ్యాజ్యోతి రంగా అని అన్నారు. మున్నూరు కాపు సంఘం పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజల గుండేల్లో గూడు కట్టుకున్న మహా నాయకుడు, రెండు తెలుగు రాష్ట్రల లో రెండు వేల విగ్రహాలతో పేద ప్రజల గుండేల్లో జన్మించిన మహ నాయకుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆళ్ళ క్రిష్ణ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా మన మున్నూరు కాపు కులం పుట్టడం మన మున్నూరు కాపు సంఘానికి గర్వకారణం అని అన్నారు. ఇంకా నివాళులు అర్పించిన వారిలో తోట శ్రీను, కందికొండ శ్రీనువాసరావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు కోటేశ్వరావు ఎస్ వి ఆర్ కృష్ణ ప్రసాద్ శ్రీనివాస్ ఓంకార్ చలమల శ్రీనివాస్ ఎర్ర నాగేశ్వరావు కిషోర్ నియోజకవర్గ కాపు సంఘం సభ్యులు రంగా కు ఘనంగా నివాళులు అర్పించి కాపు సమాజానికి మంచి పేరు తీసుకొచ్చిన రంగాను మరిచిపో లేవని తెలిపారు

## మెగా ఫ్రేమ్ అంటే ఇలా ఉంటుంది బాసూ!



అందరినీ ఒక చోట చేర్చేది .. అందరినీ ఒక్కటిగా చేసేదే పండుగ. పండుగలోని పరమార్థం కూడా ఇదే. కలిసి ఆనందాలు పంచుకోవడం .. సంతోషాలు పెంచుకోవడం .. సంబరాలు జరుపుకోవడం ఒక కొత్త ఎనర్జీని ఇస్తుంది. ఆ ఎనర్జీని పొందడానికి మెగా ఫ్యామిలీ ఎప్పుడూ ముందుగానే ఉంటుంది. మెగా ఫ్యామిలీలోని వాళ్లంతా దాదాపు హీరోలే. అయినా వాళ్లంతా పండుగ వచ్చిందంటే చాలు ఒక చోట చేరిపోతారు. ప్రేమానురాగాలతో పెనవేసుకుపోతారు. సంక్రాంతి .. దీపావళి .. దసరా వంటి పండుగ రోజులలోనే కాదు క్రిస్మస్ రోజున కూడా అంతా కలిసి సందడి చేస్తారు. అందమైన .. ఆనందమైన ఆ క్షణాలను జ్ఞాపకాలుగా పొందుపరుచుకుంటారు. ఆ క్షణాలను షేర్ చేస్తూ అభిమానులతో పంచుకుంటారు. నిన్న క్రిస్మస్ సంబరాలను కూడా అంతా కలిసి జరుపుకున్నారు. అందరూ కలిసి 'మెగా ఫ్రేమ్'లో ఒదిగిపోయారు. ఈ ఫొటో మెగా ఫ్యామిలీలోని ఐక్యతకీ .. సఖ్యతకి అద్దం పడుతోంది. చరణ్ .. అల్లు అర్జున్ .. సాయితేజ్ .. వరుణ్ తేజ్ .. వైష్ణవ్ తేజ్ తో పాటు చిరంజీవి పెద్ద కూతురు సుస్మిత .. చిన్న కూతురు శ్రీజ .. నిహారిక దంపతులు ఈ ఫొటోలో కనిపిస్తున్నారు. ఇప్పుడు ఈ గ్రూప్ ఫొటో మెగా అభిమానులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. ప్రస్తుతం చరణ్ 'ఆచార్య' సినిమా విడుదల కోసం వెయిట్ చేస్తూ తదుపరి సినిమాకి సంబంధించిన పనుల్లో ఉన్నాడు. ఇక అల్లు అర్జున్ 'పుష్ప' సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్నాడు. వరుణ్ తేజ్ విషయానికి వస్తే ఆయన 'గని' సినిమా మార్చి 18వ తేదీన రానుంది. ఇక ప్రస్తుతం 'ఎఫ్ 3' సినిమా షూటింగుతో బిజీగా ఉన్నాడు. ఇక సాయితేజ్ – వైష్ణవ్ తేజ్ ఇద్దరూ కూడా తమ తరువాత సినిమాలకి సంబంధించిన పనుల్లో ఉన్నారు. సుస్మిత .. నిహారిక ఇద్దరూ కూడా వెబ్ సిరీస్ లతో తీరికలేకుండానే ఉన్నారు. ఇక కల్యాణ్ దేవ్ .. అల్లు శిరీష్ మాత్రమే ఈ ఫొటోలో మిస్ అయ్యారు. ఇలా ఎవరికి సంబంధించిన పనులతో వారు బిజీగా ఉన్నప్పటికీ పండుగ రోజున అంతా కలుసుకోవడమనేది ఒక ఆరోగ్యకరమైన వాతావరణానికి అద్దం పడుతుంది. ఆహ్లాదకరమైన అలాంటి సమయాలు సంతోషంగా ఉంచుతాయి. ఇక వరుణ్ తేజ్ తాను చిరంజీవి ఇంట్లో పెరిగినట్టుగా చెబుతుంటాడు. చిరంజీవిని డాడీ అని నిహారిక పిలుస్తూ ఉంటుంది. తాను చిన్నప్పటి నుంచి వీలు దొరికితే చాలు చిరంజీవి ఇంటికి వెళ్లే వాడినని సాయితేజ్ చెబుతుంటాడు. ఇక చిరంజీవి స్ఫూర్తి తోనే తాను ఎదిగానని బన్నీ అంటూ ఉంటాడు. ఇదంతా చూస్తుంటే కుటుంబ బంధాలను నిలబెట్టుకుంటూ మెగా ఫ్యామిలీ ముందుకు వెళుతోందనే విషయం అర్థమైపోవడం లేదూ!

## ఓవర్సీస్ లో "శ్యామ్ సింగ రాయ్" స్ట్రాంగ్ వసూళ్లు.!




నాచురల్ స్టార్ నాని హీరోగా టాలెంటెడ్ దర్శకుడు రాహుల్ సంకృత్యన్ తెరకెక్కించిన లేటెస్ట్ సినిమా "శ్యామ్ సింగ రాయ్" మొన్న శుక్రవారం విడుదల అయ్యి అన్ని వర్గాల ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ని ఈ చిత్రం అందుకుంది. అయితే ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్ లో ఈ చిత్రం మంచి హోల్డ్ ని కనబరుస్తుంది. నాని కెరీర్ లో డీసెంట్ ప్రీమియర్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు 4 లక్షల డాలర్స్ మార్క్ ని స్ట్రాంగ్ వసూళ్లు ఈ రెండు రోజుల్లో అందుకుంది. ఇక ఈ చిత్రం వసూళ్లతోనే కాకుండా మరిన్ని లొకేషన్స్ లో స్క్రీన్స్ ని కూడా యాడ్ చేస్తున్నారట. దీనితో శ్యామ్ సింగ రాయ్ మరో బాక్సాఫీస్ బ్లాక్ బస్టర్ హిట్ గా కొనసాగుతుంది. మరి ఈ చిత్రంలో సాయి పల్లవి మరియు కృతి శెట్టి లు హీరోయిన్స్ గా నటించారు. అలాగే మిక్కీ జె మేయర్ సంగీతం అందివ్వగా నిహారిక ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

## సంక్రాంతికి 'రాధేశ్యామ్' రాడా ఏంటి?




సంక్రాంతికి కొత్త అల్లుళ్లు రాకపోయినా ఫరవాలేదు .. 'రాధేశ్యామ్' వస్తే చాలు అనుకునే వాళ్లు చాలామంది ఉన్నారు. వాళ్లంతా కూడా 'రాధేశ్యామ్' కోసం వేయికళ్లతో వెయిట్ చేస్తున్నారు. ఇక పెద్ద నిర్మాతలంతా కలిసి ఈ సినిమా విడుదలకు లైన్ క్లియర్ చేశారు. ఈ సినిమాలో ప్రభాస్ హస్తసాముద్రికంలో ఆరితేరినవాడిలా కనిపించనున్నాడు. ఆయన సినిమా టికెట్ దొరికితే తాము అదృష్టవంతులమనే నమ్మకంతో అభిమానులు ఉన్నారు. ఈ నేపథ్యంలో దర్శకుడు రాధాకృష్ణకుమార్ మాటలు వింటే ఈ సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడుతుందా ఏంటి? అనే డౌట్ రాకపోదు. తాజా ఇంటర్వ్యూలో రాధాకృష్ణకుమార్ మాట్లాడుతూ .. "ఫస్టు టైమ్ ప్రభాస్ గారు ఈ కథ వినగానే .. 'ఫెంటాస్టిక్ డాళింగ్ ఈ కథ మనం చేస్తున్నాం' అన్నారు. ఈ సినిమాలో ఫైట్లు ఉండకపోవచ్చు .. కానీ ప్రేమకోసం జరిగే యుద్ధాలు ఉంటాయి. తాను ప్రేమించిన అమ్మాయిని చేరుకోవడానికి హీరో చేసే అడ్వెంచర్స్ ఉంటాయి. మైండ్ నుంచి హార్ట్ వరకూ ప్రతి మనిషి జీవితంలో జరిగే ఒక జర్నీ లాంటి కథే ఇది. కథ విదేశీ నేపథ్యంలో సాగుతుంది .. కానీ ఇది ఇండియన్ లవ్ స్టోరీనే. కథ చూస్తున్నంత సేపు మీరు వాళ్లతో ట్రావెల్ అవుతుంటారు. ఈ సినిమాను ఇండియాతో పాటు జార్జియా .. ఆస్ట్రియా .. ఇటలీ వంటి దేశాలలో చిత్రీకరించాము. ఇక ఈ సినిమాను సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14వ తేదీన విడుదల చేయాలనుకుంటున్నాము" అన్నారు. "ప్రపంచ దేశాలన్నీ కూడా ఒమిక్రాన్ తో భయపడుతున్నాయి. ఇలా ఉన్న ఈ పరిస్థితుల్లో సంక్రాంతికి ఈ సినిమా రావడం ఖాయమేనా?" అనే ప్రశ్నకు రాధాకృష్ణ కుమార్ స్పందిస్తూ ఒమిక్రాన్ కి సంబంధించిన విషయాలను గురించి నాకు పెద్దగా తెలియదు. సినిమా అయితే మేము ఫినిషింగ్ చేసి రెడీగా పెడతాము. రిలీజ్ అనేది నిర్మాతలకు సంబంధించిన విషయం" అని చెప్పారు. ప్రపంచ దేశాలన్నీ కూడా 'ఒమిక్రాన్'తో సతమతమవుతున్నాయి. ఏ రోజుకు ఆ రోజు ఈ వైరస్ బారినపడుతున్న వారి సంఖ్య పెరుగుతూ పోతోంది. ఇంతకుముందు వాటికంటే దీని వ్యాప్తి మరింత వేగంగా ఉంటుందని అంటున్నారు. మళ్లీ నైట్ కర్ఫ్యూలు .. లాక్ డౌన్ లు అనే మాటలు వినిపిస్తున్నాయి. నిన్నమొన్నటి వరకూ కాస్త ధైర్యంగా థియేటర్స్ కి వచ్చిన ప్రేక్షకులు ముమ్ముందు అలా వస్తారని చెప్పలేని పరిస్థితి. దాంతో 'ఆర్ ఆర్ ఆర్' విడుదల తేదీ ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఇక ఇప్పుడు 'రాధేశ్యామ్' మేకర్స్ కూడా మరోసారి ఆలోచన చేస్తున్నారా? అనే సందేహం కలుగుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## భీమ్లా నాయక్ డీజే వెర్షన్ పై క్లారిటీ..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు మన టాలీవుడ్ హల్క్ హీరో రానా దగ్గుబాటి కాంబోలో తెరకెక్కుతున్న పక్కా మాస్ మసాలా ఎంటర్టైనర్ చిత్రం "భీమ్లా నాయక్". మళయాళ బ్లాక్ బస్టర్ అయ్యప్పణం కొషియం కి రీమేక్ గా దర్శకుడు సాగర్ కే చంద్ర ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. మరి ఈ సినిమాకి ఇంతలా హైప్ రావడానికి కారణాల్లో పవన్ ఓ కారణం కాగా ఇంకో కారణం మాత్రం సంగీత దర్శకుడు థమన్ అని అందరికీ తెలిసిందే. తన మ్యూజిక్ మూలన భీమ్లా నాయక్ ఎక్కడికో వెళ్ళింది. ఇక ఈ సినిమాలో మాస్ నెంబర్ అయ్యినటువంటి లాలా భీమ్లా కి గాను అదిరిపోయే డీజే వెర్షన్ ని ఈ డిసెంబర్ 31న రిలీజ్ చేస్తామని ఇది వరకే ఓ ప్రకటన కూడా ఇచ్చారు. అయితే మళ్లీ సినిమా వాయిదా పడిపోవడంతో అప్డేట్స్ నెమ్మదించాయి. కానీ ఈ సాంగ్ పై మాత్రం క్లారిటీ వినిపిస్తోంది. ఈ సాంగ్ అనుకున్న సమయానికి రిలీజ్ అవుతుంది




అట. అలాగే దీనిపై ఓ అప్డేట్ కూడా రాబోతున్నట్టు తెలుస్తోంది. ఇక ఇదేదో కానీ వచ్చేస్తేక్ కొత్త సంవత్సరం కి ముందు రాత్రి సౌండ్ బాక్సులు బద్దలైపోవడం గ్యారెంటీ..

## భీమ్ డాన్స్ పై అల్లూరి కామెంట్స్



టాలీవుడ్ లో ఇద్దరు సమ ఉజ్జీలైన స్టార్ హీరోల కలిసి ఒక సినిమా లో నటించడం జరిగి దశాబ్దాలు అయ్యింది. మధ్యలో కొన్ని మల్టీ స్టారర్ సినిమాలు వచ్చినా కూడా అభిమానులకు అవి పూర్తి స్థాయి మల్టీ స్టారర్ ఫీలింగ్ ను కలిగించలేక పోయాయి. ఆ ఫీల్ ను కలిగించేందుకు గాను టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ముందుకు వచ్చాడు. ఆయన ఏం చేసినా అద్భుతం.. ఏం చూపిస్తే దాన్ని జనాలు నెత్తిన పెట్టుకుంటారు. మల్టీ స్టారర్ సినిమాలంటే దర్శకులు భయపడుతున్న ఈ సమయంలో రాజమౌళి కథపై నమ్మకంతో.. తనపై తనకు ఉన్న నమ్మకంతో ఈ సినిమాను తీశాడు. మల్టీ స్టారర్ సినిమా చేయాలంటే ఇద్దరు హీరోల మధ్య మంచి సన్నిహిత్యం ఉండాలి. ఆ సన్నిహిత్యం ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ ల మధ్య చాలానే ఉంది. వారిద్దరి మధ్య స్నేహం.. వారిద్దరు సినిమా కోసం పడే కష్టం రాజమౌళి పనిని సగం తగ్గించేశాయి. రాజమౌళి పలు సందర్బాల్లో వారిద్దరు మంచి స్నేహితులు అవ్వడం వల్ల నాకు సగం పని తగ్గిందని చెప్పుకొచ్చాడు. నిజంగానే వారిద్దరు మంచి స్నేహితులు అనడంలో సందేహం లేదు. ఒకరి గురించి ఒకరు చాలా గొప్పగా చెప్పుకోవడమే అందుకు నిదర్శణం. టాలీవుడ్ హీరోల అభిమానులు గొడవలు పడుతూ ఉంటారు.. కాని ఆ హీరోలు మాత్రం స్నేహితులు అనే విషయం చాలా తక్కువ మందికే తెలుసు. ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ లు బెస్ట్ ఫ్రెండ్స్ అనడంలో సందేహం లేదు. ఒక స్టార్ హీరో గురించి మరో స్టార్ హీరో మాట్లాడటం.. అది కూడా పొగుడుతూ మాట్లాడటం అనేది సీనియర్ హీరోల విషయంలో మనం ఎప్పుడు చూడలేదు. కాని రామ్ చరణ్ గురించి ఎన్టీఆర్... ఎన్టీఆర్ గురించి రామ్ చరణ్ పలు సందర్భాల్లో పలు వేదికల మీద మాట్లాడుకున్నారు. తాజాగా మరోసారి వారిద్దరి యొక్క స్నేహం గురించిన చర్చ వచ్చింది. ఎన్టీఆర్ బెస్ట్ డాన్సర్ అనే విషయం అందరికి తెల్సిందే. ఎన్టీఆర్ తో పాటు చరణ్ కూడా మంచి డాన్సర్. అలాంటి చరణ్ తాజాగా మాట్లాడుతూ.. ఎన్టీఆర్ డాన్స్ చేస్తూ ఉంటే నేను అలాగే చూస్తూ ఉండేవాడిని అన్నాడు. రాజమౌళి గారు ఎన్టీఆర్ తో డాన్స్ చేసే అవకాశం కల్పించినందుకు చాలా సంతోషం. ఎన్టీఆర్ తో డాన్స్ చేయడం ను నేను ఎంజాయ్ చేశాను అంటూ రామ్ చరణ్ చెప్పుకొచ్చాడు. ఆ విషయం పై ఎన్టీఆర్ కూడా స్పందించాడు. రామ్ చరణ్ కూడా అద్భుతమైన డాన్సర్.. అతడి డాన్స్ బాగుంటుందని ఎన్టీఆర్ అన్నాడు. మొత్తానికి ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ లు ఆర్ ఆర్ ఆర్ సినిమా ప్రమోషన్ లో భాగంగా ఒకరి గురించి ఒకరు మాట్లాడుకోవడం.. ముఖ్యంగా ప్రశంసలు చేసుకోవడం.. ఒకరి యాక్టింగ్ గురించి ఒకరు.. ఒకరి డాన్స్ గురించి ఒకరు.. ఒకరి అల్లరి గురించి మరొకరు మాట్లాడుకుంటూ ఉంటే ఇద్దరు అభిమానులకు కూడా కన్నుల పండుగ అన్నట్లుగా ఉంది. ఆర్ ఆర్ ఆర్ ను జక్కన్న జనవరి 7వ తారీకున విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ఈ సినిమా ను భారీ బడ్జెట్ తో రూపొందించాడు. ఈ సినిమా కు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఆలియా భట్ మరియు అజయ్ దేవగన్ లు కీలక పాత్రలో కనిపించబోతున్నారు. శ్రియ ఈ సినిమా లో కీలక పాత్ర లో నటించిన విషయం తెల్సిందే. కీరవాణి సంగీతం అందించిన ఈ సినిమా మ్యూజికల్ విజయాన్ని ఇప్పటికే దక్కించుకుంది.

## "ఇస్మార్ట్ జోడి" సీజన్ 2 స్టార్ మా లో!

ప్రేక్షకులకు కనువిందు చేయడానికి వినోదంలో విహరింపచేయడానికి స్టార్ మా "ఇస్మార్ట్ జోడి" సీజన్ 2. ఓంకార్ ప్రెజెంటర్ గా ఆయన దర్శకత్వంలో ఇస్మార్ట్ జోడి సీజన్ 1 పెద్ద విజయం సాధించింది. మరిన్ని అదనపు ఆకర్షణలతో ఇప్పుడు రెండో సీజన్ ప్రారంభించడానికి సర్వం సిద్ధం అయింది. మనకి వివిధ సీరియల్స్ లో రకరకాల కార్యక్రమాల్లో కనిపించే సెలెబ్రిటీలు ఈ షో లో సందడి చేయబోతున్నారు. రకరకాల రౌండ్స్ లో ఈ జంటలు ఈ సీజన్ లో మనల్ని అలరించబోతున్నారు. ప్రీతీ నిగమ్ – నగేష్ బాబా భాస్కర్ – రేవతి కౌశల్ – నీలిమ అమ్మ రాజశేఖర్ – రాధ అవినాష్ – అనుజా శివారెడ్డి – స్వాతి రెడ్డి కౌశిక్ – భవ్య మహేశ్వరీ–శివనాగ్ ఏకనాథ్ –హారిక లహరి – ధీరేన్ హర్షిత – వినయ్ విశ్వ – శ్రద్ధ... ఈ సీజన్ లో వినోదాన్ని అందిస్తూ "ఇస్మార్ట్ జోడి" టైటిల్ కోసం పోటీ పడబోతున్నారు. స్టార్ మా తో ఎంతో అనుబంధం వున్న దర్శకుడు ఓంకార్ ఈ సారి ఈ షో నెక్స్ట్ లెవెల్ లో ఉండేలా తీర్చిదిద్దబోతున్నారు. ఈ షో ఈ 26 నుంచి మొదలవుతుందని స్టార్ మా




లో చూసాను. సాయంత్రం 6 గంటలకి గ్రాండ్ లాంచ్ ప్రసారం అవుతుంది. ప్రతి వారం శనివారం ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రసారం అవుతుంది. తప్పక చూడండి.. ఇస్మార్ట్ జోడి సీజన్ 2. మీ అభిమాన స్టార్ మా లో.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989